RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 186 బుధవారం, నవంబర్ 12 2025, పేజీలు - 8 వెల : 3/-




# అందెశ్రీని పద్మశ్రీతో గౌరవించడానికి కృషి చేద్దాం



**హైదరాబాద్, నవంబరు11:** పశువుల కాపరిగా, తాపీ మేస్త్రిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా రాష్ట్ర సాధనలో ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ గొప్ప పాత్ర పోషించారని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. వారిని కోల్పోవడం తెలంగాణ సమాజ ంతో పాటు వ్యక్తిగతంగా తనకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. టీపీసీసీ అధ్యక్షుడిగా తాను పనిచేసిన సమయ ంలో. అందెశ్రీని కలిసి తెలంగాణ ప్రజల సమస్యలపై చర్చిం చానని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన పాత్ర ఉండాలని తాను కోరానని గుర్తుచేశారు. గద్దర్‌తో పాటు అందెశ్రీ కూడా ప్రజల్లో స్ఫూర్తి నింపారని ఉద్ఘాటించారు.ఆయన రాసిన ప్రతీ పాట తెలంగాణలో స్ఫూర్తిని నింపిందని కీర్తించారు. అందుకే ఆయన రాసిన 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని పాఠ్యాంశంగా చేర్చేందుకు మంత్రివర్గంలో నిర్ణయం తీసుకుం టామని మాటిచ్చారు. ఆయన పేరుతో ఒక స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఆయన పాటల సంకలనం 'నిప్పుల వాగు' తెలంగాణ సమస్యలపై పోరాడేవారికి గైడ్‌గా ఉపయోగపడుతుందని వివరించారు సీఎం రేవంత్‌రెడ్డి.అందుకే 20 వేల పుస్తకాలను ముద్రించి తెలంగాణలోని ప్రతీ లైబ్రరీలో 'నిప్పుల వాగు' ను అందుబాటులో ఉంచుతామని స్పష్టం చేశారు. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని గత ఏడాది కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశామని గుర్తుచేశారు. ఈ విషయంపై ఈ సంవత్సరం కూడా కేంద్రానికి లేఖ రాస్తామని పేర్కొన్నారు. వారికి పద్మశ్రీ గౌరవం దక్కేలా కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ సహకరించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరఫున అందెశ్రీని పద్మశ్రీతో గౌరవించడానికి కేంద్రమంత్రులు కృషి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.కాగా, ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ పార్థీవ దేహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. (మంగళవారం) ఘట్‌కేసర్ చేరుకున్న సీఎం.. అందెశ్రీ అంత్యక్రియలకు హాజరయ్యారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న ఆయన సతీమణిని ఓదార్చారు. అందెశ్రీ పాడెను సీఎం రేవంత్ మోశారు. లాలాపేట్ జయశంకర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ వరకు అంతిమయాత్ర సాగింది.

## ఢిల్లీ పేలుడు- నిందితులను ఎట్టిపరిస్థితుల్లోనూ
# వదిలిపెట్టేది లేదు



**ఢిల్లీ:**లో జరిగిన పేలుడు ఘటనను ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. నిందితులను ఎట్టిపరిస్థితుల్లో కూడా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. భూటాన్ పర్యటనకు వెళ్లి ప్రధాని మోదీ, ఆ దేశ రాజధాని థింపులో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. నేను చాలా బరువెక్కిన హృదయంతో ఇక్కడికి వచ్చా. సోమవారం సాయంత్రం దిల్లీలో జరిగిన భయానక ఘటన ప్రతి భారతీయుడిని విషాదంలో ముంచేసింది. బాధిత కుటుంబాల దుఃఖాన్ని నేను పూర్తిగా అర్థం చేసుకుంటున్నాను. దేశం మొత్తం ఈ కష్ట సమయంలో వారి పక్కనే ఉంది. సోమవారం రాత్రంతా దర్యాప్తు సంస్థలతో సంప్రదింపులో ఉన్నా. పలు దర్యాప్తు సంస్థలు దర్యాప్తు ముమ్మరం చేశాయి. దాడికి గల కారణాలను దర్యాప్తు సంస్థల అధికారులు త్వరలో వెల్లడిస్తారు. కుట్రదా రులను వదిలిపెట్టం. అమాయకుల ప్రాణాలు తీసిన వారందరికీ తగిన శిక్ష తప్పదు' అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.సమగ్ర విచారణ జరగుతోంది : రాజ్?నాథ్? సింగ్రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా ఈ పేలుడు ఘటనపై స్పందించారు., దేశంలోని ప్రముఖ విచారణ సంస్థలు త్వరితంగా, సమగ్రంగా దర్యాప్తు జరుపుతున్నాయని తెలిపారు. 'దిల్లీలో జరిగిన దుర్ఘట నలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా హృదయపూర్వక సానుభూతి తెలియ ంజేస్తున్నా. ఈ తీవ్రమైన విషాద సమయంలో దేవుడు వారికి ధైర్యం ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను. దేశంలోని ప్రముఖ విచారణ సంస్థలు ఈ ఘటనపై త్వరితంగా, సమగ్రంగా విచారణ చేప ట్టాయి. దాని వెల్లడిస్తాం. ఈ ఘోర ఘటనకు బాధ్యులైన వారిని శిక్షిం చడంలో సడలింపు ఉండదు. దేశ ప్రజలకు నేను భరోసా ఇస్తున్నా' అని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు.

## సీఎంను కలిసిన కేంద్ర బృందం
# తుఫాను నష్టంపై



**అమరావతి, నవంబర్ 11:** మొంథా తుఫాను నష్టంపై ముఖ్యమంత్రి చంద్రబాబును కేంద్ర బృందం కలిసింది. కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి పాసుమీ బసు నేతృత్వంలో సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రితో కేంద్ర బృందం భేటీ అయ్యింది. రాష్ట్రంలో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటించి నష్టాన్ని అంచనా వేసింది. కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో వేర్వేరు ప్రాంతాలను సందర్శించింది. రూ.5,267 కోట్ల మేర తుఫాను నష్టం వాటిల్లినట్టు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఓ మధ్యంతర నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. తక్షణ సాయంగా రూ.2,622 కోట్లను మంజూరు చేయాలని కేంద్రాన్ని సర్కార్ కోరింది.రాష్ట్ర వ్యాప్తంగా 443 మండలాల్లోని 3,109 గ్రామాలు మొంథా తుఫాను కారణంగా ప్రభావితం అయ్యాయని కూటమి ప్రభుత్వం పేర్కొంది. దాదాపు 10 లక్షల మంది తుఫాను, భారీ వర్షాలకు ప్రభావితం అయ్యారని నివేదికలో వెల్లడించింది. 9960 ఇళ్లు నీట మునిగాయని, 1.11 లక్షల కుటుంబాలు నిరాశ్రయులయ్యారని సర్కార్ పేర్కొంది. తుఫానుతో పాటు భారీ వర్షం కారణంగా 4566 ఇళ్లు దెబ్బతిన్నాయని స్పష్టం చేసింది. దాదాపు 1.61 లక్షల హెక్టార్లలో పంట దెబ్బతిందని.. 3.27 లక్షల మంది రైతులు నష్టపోయారని కేంద్రానికి నివేదించింది. వ్యవసాయ పంటలతో పాటు ఆక్వా, పశుసంవర్ధకం, చేనేత రంగం కూడా తీవ్రంగా నష్టపోయినట్టు వెల్లడించింది.

# ఎర్రకోట వద్ద ఆ 3గంటలు ఏం జరిగింది?




**ఢిల్లీ :** దేశవ్యాప్తంగా కలకలం సృష్టించిన దిల్లీ ఎర్రకోట సమీపంలో బాంబు పేలుడు ఘటనపై పోలీసులు, భద్రతాదళాలు దర్యాప్తును ముమ్మరం చేశాయి. ముఖ్యంగా మూడు కోణాల్లోనే దర్యాప్తు చేపట్టారు అధికారులు. ఎర్రకోట సమీపంలో పార్క్ చేసిన మూడు గంటల సమయంలో ఏం జరిగింది అన్న అంశం చుట్టే ఎక్కవగా ఫోకస్ చేశారు. ఈ మూడు గంటల సమయంలో కారును నడిపిన నిందితుడు డాక్టర్ ఉమర్ కదలికలపై అధికారులు దృష్టిసారించారు. ఈ సమయంలో ఉమర్ కారులోనే ఉన్నాడా లేదా ఎవరినైనా కలిశాడా ఆ ప్రాంతంలో రెక్కీ నిర్వహించాడా రద్దీ ఎక్కువయ్యే సమయం కోసం వేచి చూశాడా అన్న ప్రశ్నలకు సమాధానాలు వెతుకున్నారు. అలాగే, డాక్టర్ ఉమర్ ఉపయోగించిన టెలిగ్రామ్ గ్రూపు గుట్టు విప్పడంపై కూడా అధికారులు నిమగ్నమైనట్లు తెలుస్తోంది.మొదటగా ఉగ్రవాద నెట్‌వర్క్‌గా అనుమానిస్తున్న ఫరిదాబాద్‌లోని యూనివర్సిటీ నుంచి నిందితుడి కదలికలను పోలీసులు నిశితంగా పరిశీలిస్తున్నారు. అధికారులు వివరాల ప్రకారం నిందితుడు మధ్యాహ్నం 3.19 నుంచి సాయంత్రం 6.22 వరకు ఎర్రకోట సమీపంలోని పార్కింగ్ ఏరియాలో గడిపాడు. ఈ సమయంలో ఎవరితోనైనా చర్చలు జరిపాడా అని అనుమానిస్తున్నారు. హై సెక్యూరిటీ జోన్‌లో దాదాపు 3 గంటల పాటు ఎందుకు ఉన్నాడని దర్యాప్తు చేస్తున్నారు. అయితే, నిందితుడు ఏదైనా సాయం కోసం వేచిచూడడం లేదా స్లీపర్ సెల్ నుంచి ఆదేశాల కోసం ఉన్నాడని అధికారులు అనుమానిస్తున్నారు.మరోవైపు ఫరీదాబాద్?లోని ఒక యూనివర్సిటీకి చెందిన వైద్యుల చుట్టూ కూడా దర్యాప్తు చేపట్టారు అధికారులు. దర్యాప్తులో బయటకు వచ్చిన వైద్యులతో అనుమానిత ఉగ్ర నెట్‌వర్క్‌తో సంబంధాలు ఉన్నాయా అన్న కోణంలో దర్యాప్తును ముమ్మరం చేశారు. దీంతో పాటు వీరికి స్లీపర్ సెల్‌తో సంబంధాలు ఉన్నాయని పోలీసులు భావిస్తున్నారు. వీరు కమ్యూనికేషన్?కు ఉపయోగించిన టెలిగ్రామ్ గ్రూపులోని ఇతర సభ్యులను గుర్తించే పనిలో పడ్డారు. ఈ గ్రూప్ ఎంత కాలం నుంచి యాక్టివ్‌లో ఉంది ఇందులో ఎంత మంది సభ్యులు ఉన్నారు దీనిని ఎవరు నిర్వహిస్తున్నారు అని గుర్తిస్తున్నారు.

## కేజీబీవీల్లో ప్రవేశాలకు
# ఇకపై పరీక్ష



**హైదరాబాద్, నవంబర్ 11:** రాష్ట్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలో (కేజీబీవీ) ప్రవేశాలకు, సీట్ల భర్తీకి ప్రత్యేకంగా ప్రవేశ పరీక్ష నిర్వహి ంచాలని విద్యాశాఖ నిర్ణయించింది. వచ్చే విద్యాసంవత్సరంలో 6వ తరగతి, ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాలకు ఎంట్రెన్స్ నిర్వ హిస్తారు. రాష్ట్రస్థాయిలోనా.. జిల్లా స్థాయి లోనా అనేది తేలాల్సి ఉన్నది. జిల్లా స్థాయిలో ప్రవేశ పరీక్ష నిర్వహించడమే ఉత్తమమని అధికారులు భావిస్తున్నట్టు సమాచారం. రాష్ట్రంలో 495 కేజీబీవీలున్నాయి. 1.55 లక్షల విద్యార్థులు చదువుతున్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి మాత్రం ప్రవేశ పరీక్ష నిర్వహించి, మెరిట్ ఆధారంగా కేజీబీవీల్లోని సీట్లు భర్తీచేస్తారు. 495 కేజీబీవీల్లో 93 కేజీబీవీలను సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ(సీవోఈ)లుగా అప్‌గ్రేడ్ చేశారు.

## బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్ ఆరుగురు
# మావోయిస్టుల మృతి



**ఛత్తీస్‌గఢ్:** బీజాపూర్‌లో మంగళవారం మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య భీకర ఎదురుకాల్పులు జరిగాయి. ఇంద్రావతి నేషనల్ పార్క్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగిందని పోలీసులు ధ్రువీకరించారు. ఇప్పటి వరకు ఆరుగురు మావోలు మృతి చెందినట్లుగా పోలీసులు తెలిపారు. ఎన్‌కౌంటర్‌ను బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ ధ్రువీకరించారు. ఇంద్రావతి నేషనల్ పార్క్ ప్రాంతంలో భద్రతా దళాల బృందం నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో పాల్గొందని.. ఈ సమయంలో అక్కడ దాక్కున్న మావోయిస్టులు కాల్పులు జరిపారని.. భద్రతా దళాలు దీటుగా బదులిచ్చాయని ఎస్పీ పేర్కొన్నారు. ఉదయం పది గంటల నుంచి కాల్పులు జరుగుతున్నట్లుగా ఆయన వివరించారు. డీఆర్‌జీ బీజాపూర్, దంతేవాడ, ఎస్‌టీఎఫ్ సంయుక్త బృందాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారన్నారు.సెర్చ్ ఆపరేషన్ సమయంలో సంఘటనా స్థలంలో ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఇన్సాస్, స్టెన్‌గన్, 303 రైఫిల్స్‌తో పాటు ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను, ఇతర సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ పీ మాట్లాడుతూ డీఆర్‌జీ, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్, సీఆర్పీఎఫ్, సీఏఎఫ్ దళాలను చుట్టుపక్కల ప్రాంతాలకు పంపినట్లు ఐజీ పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో గాయపడ్డ నలుగురు నక్సల్స్‌ను సంఘటనా స్థలంలోనే అరెస్టు చేసినట్లు బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ పేర్కొన్నారు. సంఘటనా స్థలంలోనే వారికి చికిత్స అందించి.. అంబులెన్స్ ద్వారా బీజాపూర్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.

## ముగిసిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్
### - 14న ఓట్ల లెక్కింపు ప్రక్రియ




**హైదరాబాద్, నవంబర్ 11:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ ముగిసింది. మంగళవారం సాయంత్రం 6.00 గంటలకు ఈ పోలింగ్ సమయం ముగిసింది. అయితే పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్‌లో ఉన్న ఓటర్లకు తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఉన్నతాధికారులు ప్రకటించారు. ఇక సాయంత్రం 5.00 గంటల వరకు 47.16 శాతం పోలింగ్ నమోదు అయిందని అధికారులు తెలిపారు.మరోవైపు.. యూసుఫ్‌గూడ పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత నెలకొలంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్‌ఎస్ పార్టీల శ్రేణుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దొంగ ఓట్లు వేస్తున్నారంటూ పరస్పరం ఇరు పార్టీల శ్రేణులు ఆరోపణలు చేసుకున్నాయి. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి.. ఇరు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టారు. అయితే కాంగ్రెస్ శ్రేణులు దొంగఓట్లు వేస్తున్నారంటూ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత ధర్నాకు దిగారు. దాంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## బెట్టింగ్ యాప్ కేసులో ముగిసిన
# సిట్ విచారణ
### - వెనుక గేటు నుంచి వెళ్లిపోయిన విజయ్ దేవరకొండ



**హైదరాబాద్, నవంబర్ 11:** బెట్టింగ్ యాప్స్ కేసులో నటుడు విజయ్ దేవరకొండ సీఐడీ(క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్) సిట్ విచారణ పూర్తి అయ్యింది. హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో సుమారు గంటకు పైగా పోలీసుల విచారణ కొనసాగింది. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో విజయ్ దేవరకొండను సిట్ అధికారులు ప్రశ్నించారు. ప్రమోట్ చేసినందుకు పారితోషికం, కమీషన్లు తదితరాలపై ఆరా తీసినట్లు సమాచారవెనుక గేటు నుంచి విజయ్ దేవరకొండ : దర్యాప్తు అధికారులు సుమారు గంటపాటు విజయ్?ను ప్రశ్నించారు. ఇకపై బెట్టింగ్, గేమింగ్ యాప్‌లకు ప్రమోషన్స్ చేయబోనని సిట్ ఎదుట విజయ్ దేవరకొండ చెప్పినట్లు సమాచారం. విచారణ అనంతరం సీఐడీ కార్యాలయం వెనుక గేటు నుంచి ఆయన వెళ్లిపోయారు. బెట్టింగ్ యాప్? కేసులో విచారణకు హాజరు కావాలని విజయ్ దేవరకొండతో పాటు నటుడు ప్రకాశ్‌రాజ్‌కు కూడా సీఐడీ సిట్ గతంలోనే నోటీసులు జారీ చేసింది. సిట్ విచారణకు నటుడు ప్రకాశ్?రాజ్ రేపు హాజరయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. బిగ్‌బాస్ ఫేమ్ సిరి హనుమంతు కూడా మంగళవారం సిట్ విచారణకు హాజరయ్యారు.ఈ బెట్టింగ్ యాప్‌ల వల్ల దేశంలోనే కాకుండా రాష్ట్రంలోనూ అనేక మంది ప్రాణాలను తీసుకున్న ఉదంతాలు చోటు చేసుకున్నాయి. ఈ బెట్టింగ్ భూతం వల్ల ఆర్థికంగా కొంత స్థిరంగా ఉన్నవారు కూడా అప్పుల పాలయ్యారు. దాంతో చేసేదేమి లేక ఒత్తిడి భరించలేక ఆత్మహత్యలకు పాల్పడ్డారు.

# కాప్రా నూతన తహసీల్దార్ కు హృదయపూర్వక ఆహ్వానం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్





కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా కాప్రా మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు–మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ కాప్రా మండల నూతన తహసీల్దార్ బైరెడ్డి రాజేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ–కాప్రా మండలానికి తహసీల్దార్ గా బైరెడ్డి రాజేష్ వంటి సిన్సియర్ అధికారి రావడం ఆనందంగా ఉందని, వారికి హృదయపూర్వక ఆహ్వానం తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా ఏంచేస్తునావు డైరెక్టర్ పూర్ణయాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డి, సంతోష్ చారి, మర్తుజా, ప్రదీప్,హీరాలల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ నగర్ ప్రధాని రహదారి గుండా జిహెచ్ఎంసి చెత్త లారీలు రావు

- బిజెపి నాయకులకు హామీ ఇచ్చిన రాంకీ సంస్థ అధికారి శ్రీనివాస్






కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా కప్రా మండలం జవహార్ నగర్ లోని బాలాజీ నగర్ ప్రధాన రహదారిపై ఇటువైపు జిహెచ్ఎంసి చెత్త లారీలు రావద్దు అని చెప్పినా కూడా వినకుండా రావడంతో రోడ్డు ప్రమాదం లో ఒక వ్యక్తి దుర్మరణం చెందడం జరిగింది. మరి యు నిన్నా కూడా చెన్నాపురంలో ఒక వ్యక్తిని జిహెచ్ఎంసి చెత్త లారీ ఢీకొట్టడంతో కాలు కోల్పోవాల్సి వచ్చింది. చనిపోయిన వ్యక్తి కుటుంబానికి డాంపింగ్ యాజమానితో పోరాటం చేసి జవహర్ నాగర్ బీజేపీ అద్వర్యం లో వారికి ఆర్థిక సహాయం చేయించడం జరిగింది. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కమిషనర్ కు, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు, మరియు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో అలాగే జవహర్ నగర్ ట్రాఫిక్ సిఐకి ఎన్నోసార్లు కంప్లైంట్ చేసినా కూడా వారి నిర్లక్ష్యమే ఈరోజు ప్రజలు ప్రాణాలు కోల్పోవలసి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి స్పందించకపోతే ముందు ముందు జరిగే ప్రజా ఆగ్రహానికి అధికారులే బాధ్యత వహించవలసి వస్తుందని బిజెపి పార్టీ ద్వారా జవహర్ నగర్ ప్రజల పక్షాన హెచ్చరిస్తున్నాం. ఈకార్యక్రమంలో జవహర్ నగర్ బిజెపి పశ్చిమ శాఖ అధ్యక్షులు కళికోట కమలాకర్, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి రంగుల శంకర్ నేత, మేడ్చల్ జిల్లా రూరల్ ఓబిసి మోర్చా అధ్యక్షులు మహేందర్ యాదవ్, సిపిఐ సీనియర్ నాయకులు దశరథ్, జవహర్ నగర్ మాజీ కో ఆప్షన్ నెంబర్ ఫారూఖ్, మల్కారం రమేష్ పి వి ఎం ,జవహర్ నగర్ మాజీ ఉపాధ్యక్షులు శివ కేశవ్, మాజీ బీజేవైఎం నాయకులు రామ్ నాయక్,బి ఎన్ ఆర్ కే ఎస్ సూర్య వెంకట్,బిజెపి పశ్చిమ శాఖ ప్రధాన కార్యదర్శి బొమ్మ యాదగిరి నేత, దళిత మోచ నాయకులు మందుల శ్రీధర్ పాల్గొన్నారు.

# పత్తి, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి : పీ లి ప్రావీణ్య జిల్లా కలెక్టం






చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి 11

పుల్కల్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్.
సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్.
పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలి.
సింగూర్ సాంఘిక సంక్షేమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి
ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం కలెక్టర్ పి. ప్రావీణ్య మండల కేంద్రమైన పుల్కల్ లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం కు వచ్చిన ధాన్యం వివరాలు ఇప్పటివరకు తూకం వేసి మిల్లులకు పంపిన ధాన్యం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం కు వచ్చిన ధాన్యం సరైన తేమ శాతం ఉన్న ధాన్యం తూకం వేసి వెంటనే మిల్లులకు పంపిం చాలని సిబ్బందికి సూచించారు రైతులకు ఇబ్బందులు తలెత్తకు ండా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని హార్వెస్టర్ యజమానులతో సమావేశం నిర్వహి ంచి ఆర్పిఎం ఎక్కువగా ఉంచి హార్వెస్టర్లు నడిపేలా అవగాహన కల్పించాలని తాసిల్దార్ కు సూచించారు. ఆర్పిఎం ఎక్కువగా ఉంచితే ధాన్యం లో తాలు రాదని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంపై హార్వెస్టర్ యజమానులకు రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులకు సూచించారు. అనంతరం గ్రామ శివారులోని కోదండ రామా ఇండస్ట్రీస్ లో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో పత్తి కొనుగోలు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు రైతులకు నూతన పత్తి కొనుగోలు విధానంపైఅవగాహన కల్పించాలని వ్యవసాయశాఖ,అధికారులకు మార్కెటింగ్ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. రైతులు కిసాన్ కంపాస్ యాప్ స్లాట్ బుక్ చేసుకొని అందులో సూచించిన విధంగా నిర్ణీత సమయానికి సీసీఐ కొనుగోలు కేంద్రానికి పత్తిని తీసుకురావాలని సూచించారు. పదవ తరగతిలో శతశాతం ఫలితాలు సాధించాలి : కలెక్టర్ పి ప్రావీణ్య పుల్కల్ మండల పర్యటనలో భాగంగా సింగూరు లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను (బాలుర ) ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు . విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ పరీక్షలంటే ఉండే భయాన్ని తొలగిం చాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని స్టోర్ రూమ్ను డైనింగ్ హాల్ను కిచెన్ షెడ్ ను పరిశీలించారు. నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకు ండా అవసర మైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బియ్యం సంచుల కింద బియ్యం తడవకుండా చెక్కలు వేసి వాటిపై బియ్యం సంచులు నిల్వ ఉంచాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలలోని విద్యార్థుల కోసం వచ్చిన స్కూలు యూనిఫామ్ క్లాత్ ను వెంటనే పంపి యూనిఫామ్స్ కుట్టించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలల్లో తాగునీటి వసతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలు సుకుని వాటి పరిష్కారానికి కృషి అయినట్లు కలెక్టర్ హామీ ఇచ్చా రు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం వేగవంతం చేయాలి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు .పుల్కల్ మండలం గొంగ్లూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిర ఇండ్లు కలెక్టర్ పరిశీలించారు. ఇండ్ల నిర్మాణం స్థాయినిబట్టి వెంట వెంటనే బిల్లులు మంజూ రయ్యేలా అధికారులు చర్యలుతీసు కోవాలన్నారు. మండలానికి మంజూరైన ఇండ్లు ఇప్పటివరకు నిర్మాణం లో ఏ దశల్లో ఉన్నా యో అధికారులు అడిగితెలుసుకు న్నారు. ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారు లకు సూచించారు. కార్యక్రమంలో ఆందోల్ ఆర్ డి ఓ పాండు, సంబం ధిత అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చెప్పుడు మాటలు నమ్మవద్దు





ప్రజలను తప్పుదోవ పట్టిస్తే కఠిన చర్యలు : ఫారెస్ట్ అధికారి ఓం ప్రకాష్

మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని గుండ్రెడ్డిపల్లి గ్రామ శివారులో పెద్దపులి సంచరిస్తుందంటూ కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఇలాంటి తప్పుడు సమాచారం కలిగించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు, మంగళవారం రోజున ఫారెస్ట్ శిక్షణఫారెస్ట్ సెక్షన్ అధికారి ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో పెద్దపులి వచ్చింది అంటు చెప్పే మాటలు నమ్మవద్దని దాతర్ పల్లి, మల్కాపూర్, గుండ్రెడ్డిపల్లి గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు,గత నెలలో గుండ్రేడ్డిపల్లి గ్రామ శివారులో కనిపించిన చిరుతపులి ని పట్టుకునేందుకు అన్ని చర్యలు చెప్పతున్నట్టు తెలిపారు, రైతులు గ్రామస్థులు మాత్రం పొలాల వద్దకు, గ్రామ శివారులోకి వెళ్లే వారు జాగ్రత్తగా ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో బిట్ ఆఫీసర్ చిరంజీవి,ప్రజలు పాల్గొన్నారు.

# అందెశ్రీ కి అశ్రు నివాళులు మనం ఒక అణిముత్యాన్ని కోల్పోయాం

- బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సాయినాథ్ గౌడ్





కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ వర్డ్ సభ్యులు సాయినాథ్ గౌడ్ అందెశ్రీ మరణం పట్ల నివాళులు అర్పించారు. గేయరచయిత కవి అందెశ్రీ నీ తెలుగు రాష్ట్రాలు ఒక ఆణిముత్యన్నీ కోల్పోయాం. ప్రభుత్వ లాంఛనాలతో ఘాట్కేసర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక శాసనసభ సభ్యులు చమకూరా మల్లారెడ్డి,ప్రభుత్వ అధికారులు,ప్రజాప్రతినిధుల సమక్షం లో అంత్యక్రియలు ఘనంగా జరిగాయి అని

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి,





కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో, ఎన్నికల ఏర్పాట్లు, పోలింగ్ సరళిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, ఐపీఎస్, పకడ్బందీగా పర్యవేక్షించారు. మంగళవారం సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని శాస్త్రి నగర్, బంజారా నగర్, ఛత్రపతి శివాజీ నగర్, ఓల్డ్ సుల్తాన్పూర్, ప్రేమ్ నగర్లలో ఉన్న పలు పోలింగ్ కేంద్రాలను ఆయన స్వయంగా సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. అంతేకాకుండా, సైబరాబాద్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాల వద్దకు అమర్చిన 19 సీసీటీవీల ద్వారా రియల్ టైమ్ లొకేషన్ వ్యవస్థతో ఎప్పటికప్పుడు పోలింగ్ సరళి పనితీరును సీపీ మొహంతి పర్యవేక్షించారుఈ సందర్భంగా సీపీ మొహంతి మాట్లాడుతూ... ప్రతి ఎన్నికల్లో కొత్త సవాళ్లు ఎదురవుతాయని అన్నారు. ఎన్నికల బందోబస్తు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, సిబ్బంది డిప్లాయ్ మెంట్, కేంద్ర బలగాలతో సమన్వయం తదితర అన్ని అంశాలపై కృషి చేసిన సంబంధిత అధికారులను ఆయన అభినందించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్‌లో ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అధికారులను సీపీ ఆదేశించారు. నివాసాలలో, హోటళ్లు, లాడ్జీలలో స్థానికేతరులు బస చేయకుండా చూడాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోఎని సూచించారు. అధికారులతో మాట్లాడుతూ సీపీ మొహంతి పలు అంశాల గురించి వివరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి, సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్ట్‌లు ఏర్పాటు చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంపై శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకునేలా స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు కోసం భద్రత కల్పించాలని ఉద్ఘాటించారు. ఈ విధమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం వల్ల ఎన్నికల నిర్వహణ మరింత సులభతరం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పర్యవేక్షణలో సీపీ అవినాష్ మొహంతి వెంట బాలానగర్ ఇంచార్జ్ డీసీపీ కోటి రెడ్డి, ఐపీఎస్, అడిషనల్ డీసీపీ (ఎస్బి) రవి కుమార్, బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, సనత్ నగర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ప్లాట్లు ఇవ్వండి సారు రైతుల వినతి



**సంగారెడ్డి జిల్లా** గుమ్మడిదల మండల కేంద్రంలోని సర్వే నంబర్ 109లో ఉన్న అసైన్ భూములను గత కొద్ది నెలల క్రితం రైతులు ప్రభుత్వానికి అప్పగించారు. అప్పగించే సమయంలో అధికారులు భూ పరిహారంతో పాటు ప్రతి కుటుంబానికి 100 గజాల ప్లాట్ కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇప్పటికీ ఆ ప్లాట్లు ఇవ్వకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ నేతృత్వంలో రైతులు గుమ్మడిదల తహసిల్దార్ పరమేశం గారికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం తక్షణమే హామీ ఇచ్చిన 100 గజాల ప్లాట్లను కేటాయించి రైతుల న్యాయమైన డిమాండును నెరవేర్చాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శంకర్ పల్లి మండలం దొంతాన్ పల్లి ఐ బి ఎస్ లో ఘనంగా ఏడ్యూ విజన్, ఇన్నోవేషన్, ఇంక్లూజన్, ఇంపాక్ట్ నేషనల్ ఎడ్యుకేషన్ డే





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా, శంకర్ పల్లి మండలం దొంతన్ పల్లి లో మంగళవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని ఎద్యువిజన్: ఇన్నోవేషన్, ఇన్క్లూజన్ అండ్ ఇంపాక్ట్ అనే ప్రేరణాత్మక ప్యానల్ చర్చను నిర్వహించారు. ఈ కార్యక్రమం క్యాంపస్‌లో, విద్యార్థి కార్యకలాపాల విభాగం ఆధ్వర్యంలో క్లబ్ స్పీక్ అప్ క్లబ్ వెర్బా వివా సంయుక్తంగా నిర్వహించప్రమ ఈ కార్యక్రమంలో ప్రముఖ వక్తలుగా నికీల్ గుండా, భారత్ కుమార్ కక్కిరేని, డాక్టర్ వినీతా పాండే, ఎల్వినా మెనెజెస్ పాల్గొన్నారు. చర్చకు ప్రొఫెసర్ శైలేంద్ర సింగ్ బీస్ట్ మోడరేటర్ గా వ్యవహరించారు. విద్య రంగంలో జరుగుతున్న మార్పులను పరిశీలిస్తూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమీకరణం, సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్%–%4 (నాణ్యమైన విద్య), ఇన్నోవేషన్ మరియు ఇన్క్లూజన్ వంటి అంశాలపై చర్చ జరిగింది. నికీల్ గుండా భవిష్యత్తులో కుతూహలం, ఏఐ జర్నలిజం నైపుణ్యాలు అత్యంత ముఖ్యమని వివరించారు. భారత్ కుమార్ కక్కిరేని విద్య అనేది అర్థవంతమైనదిగా, అన్వయాత్మకంగా ఉండాలని, కేవలం సిద్ధాంతాత్మక పరిమితులకు అతీతంగా ఉండాలని సూచించారు. డాక్టర్ వినీతా పాండే తరగతి గదికి వెలుపల నేర్చుకునే విద్య వాస్తవ విలువను పొందేది, అది సామాజిక సందర్భానికి అన్వయించుకున్నప్పుడే అని అన్నారు. ఎల్వినా మెనెజెస్ విద్యార్థులను తమపై నమ్మకం పెంచుకోవాలని, విద్యనే విజయానికి నిజమైన మార్గమని ప్రేరేపించారు. చర్చను ముగిస్తూ ప్రొఫెసర్ శైలేంద్ర సింగ్ బిష్ట్ ఇన్నోవేషన్ అనేది ఒక భావం ఇన్క్లూజన్ దాని పునాది అని వ్యాఖ్యానించి విద్య యొక్క మార్పు శక్తిని ప్రతిపాదించారు. ఈ సమావేశంలో విద్యార్థులు, అధ్యాపకులు చురుకైన భాగస్వామ్యంతో పాల్గొన్నారు. విద్య అనేది జీవితాంతం కొనసాగే ప్రయాణమని, దానిలో ఉద్దేశం మరియు అభివృద్ధి కలిసివుంటాయని వారు గుర్తించారు. ఈ కార్యక్రమాన్ని అభిప్సా రజనందిని, కోనినికా డేబ్, చందు యెలూరి, ఆయుష్ బుబ్నా, ఆశిష్ కుమార్, యాషా కొచర్, అక్కెల కావ్య విజయవంతంగా నిర్వహించారు. ఆయోజకులు విద్యార్థి కార్యకలాపాల సమన్వయకర్త ప్రొ. మాధవి గరికాపర్తి మరియు క్లబ్ మెంటర్ ప్రొ. ముష్తాక్ హుస్సైన్ గార్లకు మార్గదర్శకత్వం మరియు సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే క్లబ్ నజరియా నుండి జీవనరామ్ హంస్దా మరియు ఎస్. అర్వింద్ కృష్ణ గార్లకు మీడియా కవరేజ్ మరియు ఈవెంట్ డాక్యుమెంటేషన్‌లో అందించిన సహకారానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుక విద్యలో ఇన్నోవేషన్ మరియు ఇన్క్లూజన్ సమన్వయం జరిగితేనే వ్యక్తిగత మరియు సామాజిక మార్పు సాధ్యమని నమ్మకాన్ని మరింత బలపరుస్తూ ప్రేరణాత్మకంగా ముగిసింది.

# ఢిల్లీ పేలుళ్ల కేసులో కీలక విషయం వెలుగులోకి.. నాలుగు రోజుల కిందటే ఫరీదాబాద్‌లో కార్ కొనుగోలు

!



**ఢిల్లీ :** ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడుకు సంబంధించి మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. పేలుడుకు ఉపయోగించిన ఐ20 కారును నాలుగు రోజుల కిందట ఫరీదాబాద్‌లోని ఓ డీలర్ నుంచి కొనుగోలు చేశారు. ఆ డీలర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. రాయల్ కార్ జోన్‌లో కార్ డీలర్ అయిన సోనుకు ఫరీదాబాద్‌లోని సెక్టార్ 37లో ఆఫీస్ ఉంది. అతను ఓఎల్ఎక్స్‌లో కార్ల అమ్మకాల కోసం పోస్ట్ పెట్టాడు. ఆ తర్వాత కారును విక్రయించాడు. సోనును అరెస్టు చేసి ఢిల్లీ స్పెషల్ సెల్‌కు అప్పగించినట్లు ఫరీదాబాద్ పోలీస్ ప్రతినిధి యశ్‌పాల్ సింగ్ తెలిపారు.

**ఏడుసార్లు అమ్ముడైన కారు..**

ఢిల్లీలో పేలుడు జరిగిన కారు ఏడుసార్లు అమ్ముడైంది. ఎర్రకోట ముందు పేలిన టీ20 కారు హర్యానాకు చెందింది. ఈ కారు గురుగ్రామ్ నార్త్ రైల్వే స్టేషన్ (%=మా%)లో రిజిస్టర్ అయినట్లు సమాచారం. ఒక సంవత్సరంలో ఏడుసార్లు అమ్ముడైంది. ఈ పేలుడు బాగా ప్రణాళికాబద్ధమైన ఉగ్రవాద కుట్రగానే పోలీసుల పేర్కొంటున్నారు. ఘటనా స్థలం నుంచి స్వాధీనం చేసుకున్న శిథిలాల్లో ఐఈడీ అవశేషాలను గుర్తించారు. పేలుడు జరిగిన ప్రదేశంలో ఎలాంటి గుంత ఏర్పడలేదని, మృతదేహాలు నల్లగా మారలేదని చెబుతున్నారు. ఎన్ఐఏ, ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్, ఫోరెన్సిక్ బృందాలు మొత్తం ప్రాంతాన్ని క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నాయి. ఈ ఉగ్రవాద మాడ్యూల్ సంబంధాలను ఛేదించడానికి భద్రతా సంస్థలు కృషి చేస్తున్నాయి.

**ఐఈడీతో పేలుడు..**

పోలీస్ అధికారుల ప్రకారం.. కారు వెనుక భాగంలో పేలుడు జరిగింది. వెనుక భాగంలో ఐఈడీ దాడి జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. పేలుడు జరిగిన కారు నంబర్ %ఎ=–26–జజు% 7674. ఈ కారు హర్యానాలోని గురుగ్రామ్ నివాసి సల్మాన్ పేరుతో రిజిస్టర్ అయ్యింది. పోలీసులు వెంటనే అతన్ని అదుపులోకి తీసుకుని విచారించారు. కారును ఓఖ్లా నివాసి దేవేంద్రకు విక్రయించాడని తెలిపాడు. ఆ తర్వాత దేవేంద్ర దాన్ని అంబాలాలో థర్డ్ పార్టీకి విక్రయించాడు. అక్కడి నుంచి కారును పుల్వామా నివాసి తారిక్‌కు విక్రయించాడు. 2019లో ఉగ్రవాదులు పుల్వామాలో ఇలాంటి పేలుడు పదార్థాలతో నిండిన వాహనాన్ని పేల్చి, 40 మంది సైనికులను పొట్టనపెట్టుకున్న విషయం తెలిసిందే.

**మూడుగంటల పాటు..**

పేలుడు జరిగిన కారును మూడుగంటల పాటు నిలిపి ఉంచినట్లుగా సీసీటీవీ ఫుటేజ్‌లో వెల్లడైంది. సమాచారం మేరకు.. హ్యుందాయ్ ఐ20 కారు మొదట సల్మాన్ అనే వ్యక్తి పేరు మీద రిజిస్టర్ అయ్యింది. పోలీసులు వెంటనే సల్మాన్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించడం ప్రారంభించారు. విచారణలో సల్మాన్ కారును వేరొకరికి అమ్మినట్లు పేర్కొన్నాడు. సల్మాన్ ఇచ్చిన సమాచారంతో పోలీసులు ప్రస్తుతం రవాణాశాఖను సంప్రదిస్తున్నారు. పేలుడు సమయంలో కారు ఎవరి పేరుపై ఉంది.. ఇటీవల సల్మాన్ నుంచి ఈ కారును ఎవరు కొనుగోలు చేశారో ఆర్టీవో రికార్డుల ద్వారా గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.

**ఇద్దరి మృతదేహాల గుర్తింపు..**

ఎర్రకోట వద్ద జరిగిన పేలుడులో మృతి చెందిన వారిలో ఇప్పటి వరకు ఇద్దరిని గుర్తించారు. ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహాలోని హసన్‌పూర్‌కు చెందిన అశోక్ కుమార్, ఢిల్లీలోని శ్రీనివాస్‌పురి నివాసి అమర్ కటారియాను మాత్రమే గుర్తించారని.. మిగతా మృతుల వివరాలు వెల్లడికాలేదని పోలీసు వర్గాలు తెలిపాయి. మృతదేహాలను గుర్తించేందుకు భద్రతా, దర్యాప్తు సంస్థలు డీఎన్ఏ, ఇతర సాంకేతిక సహాయంతో గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. పోలీసులు మృతి చెందిన వారి కుటుంబాలకు సమాచారం అందించారు.

***భద్రత పెంపు..***

సోమవారం సాయంత్రం జరిగిన పేలుడుతో ఢిల్లీలో ఒక్కసారిగా కుదుపునకు గురైంది. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో రద్దీగా ఉండే ప్రాంతంలో కారులో జరిగిన భారీ పేలుడు జరగ్గా.. కనీసం 10 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 24 మంది గాయపడ్డారు. పేలుడు కారణంగా పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ప్రాథమిక దర్యాప్తులో ఉగ్రదాడిగా అనుమానిస్తున్నారు. పేలుడు చాలా శక్తివంతంగా ఉండటంతో.. దాని ధాటికి మృతుల శరీర భాగాలు ముక్కలై చాలాదూరం వరకు ఎగిరిపడ్డాయి. సమీపంలో పార్క్ చేసిన వాహనాల అద్దాలు కూడా ధ్వంసమయ్యాయి. పేలుడు శబ్దం రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న ఐటీవో కూడలి వరకు వినిపించింది. పేలుడు నేపథ్యంలో దేశ రాజధానిలోని కీలకమైన ప్రాంతాల్లో భద్రతను పెంచారు.

# లబ్ధిదారులకు మూడు లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన కొండా సుజాత, ఎర గాంధండ్ల వంశీ, రెడ్డి సత్యనారాయణ, నీరుడు ఓంప్రకాష్, మ ర్గం శంకర్, కొట్టె సులోచన గతంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశై లం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కిం ద దరఖాస్తు చేసుకున్నారు. వారికి మంగళవారం తన నివాసం వద్ద మూడులక్షలరూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశా రు

**– ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజ కవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంన్నారని కొనియాడారు.. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దూలపల్లి మాజీ కౌన్సిలర్ బైరి శివకుమార్ గౌడ్, చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, బాలప్ప, యాం సాగర్, ఉలిపి శ్యామ్, అరుణ్ కుమార్, రఘు గౌడ్, సంపత్, కృష్ణ, కృష్ణమ నాయుడు, కృష్ణారెడ్డి, మరియు లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తారా కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవం






**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**

సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు సామాజిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహిఒచడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మది నాన్ని పురస్కరించుకొని ఈ జాతీయ విద్యా విధానాన్ని జరుపుకుంటామని, భారతదేశంలో స్వాతంత్ర భారత మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా భారత దేశ విద్య రంగానికి నిరంతరము కృషిచేసిన సాహితి వేత్త, విద్యావేత్త, మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని తెలిపినారు. ఆజాద్ మహాత్మా గాంధీ ఆశయాలతో ప్రభావితమై సహాయ నిరాకరణ ఉద్యమము, ఉక్కు సత్యాగ్రహము, క్విట్ ఇండియా ఉద్యమము వంటి ఉద్యమాలలో పాల్గొని గాంధీ అనుచరుడిగా పేరుపొంది 10 సంవత్సరాలకు పైగా జైలు జీవితాన్ని గడపడం జరిగిందని, స్వాతంత్రం తర్వాత విద్యా శాఖ మంత్రిగా భారత దేశములో ఉన్నత విద్యాభివృద్ధికై యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ను, దేశంలో అత్యున్నత విద్యను అందించడానికి ఐఐటీల ఏర్పాటులో ప్రముఖ పాత్రను వహించడం జరిగిందని తెలిపినారు. విద్య ద్వారానే మానవుని నైపుణ్యాలు పెంపొంది సమాజంలో ఉన్నత పౌరుడిగా రాణించగలుగుతాడని, ప్రస్తుతం ఉన్న విద్యా విధానానికి కర్త, కర్మ, క్రియ అన్ని మౌలానా అబుల్ కలం ఆజాద్ అని తెలిపినారు. భారత ప్రభుత్వం అబుల్ కలాం ఆజాద్ సేవలను గుర్తించి పద్మభూషణ్, పద్మవిభూషణ్ మరియు భారతరత్న బిరుదులతో సత్కరించిందని తెలిపినారు. యువత మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఆశయాల అనుగుణంగా ఉన్నతమైన లక్ష్యాలను కలిగి ఉండి, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అప్పుడే భారత నవ సమాజ నిర్మాణములో భాగస్వాములు కాగలరని తెలిపినారు. విద్య ద్వారానే సమాజంలో వ్యక్తులకు గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, సామాజిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ జోష్న ,డాక్టర్ వాణి, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ వాణి, కళాశాల అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఒక ఆపద్బాంధవుడుగ ఉంటూ నిత్యం కార్మికులకు న్యాయం చేస్తున్న

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**



**వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** సనత్ నగర్ ఇండస్ట్రీ ఏరియాలో " విద్యా బిలియన్ ఎల్.ఎల్.పి ఇండస్ట్రియల్ ఎస్టేట్" హైదరాబాద్ కంపెనీ లో సాయిరాం అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి కంపెనీ లో పనిచేసేవారు,కంపెనీ యజమాన్యం ఎం కారణం లేకుండా వెంకట సాయి రామ్ నీ కావాలని కంపెనీలో నుంచి తీసివేయడం జరిగింది... వెంకట సాయి రామ్ అనే కార్మికుడు కి 15 రోజుల వేతనం, అలాగే ఒక్క నెల నోటీస్ పేమెంట్ మొత్తం 58,000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యాజమాన్యం నీ ఎన్నిసార్లు అడిగినా వెంకట సాయిరాం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదు అని తెలుసుకొని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు వెంకట సాయి రామ్ కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించాడు...వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "విద్య బిలియన్ ఎల్ ఎల్ పి ఇండస్ట్రియల్ ఎస్టేట్" కంపెనీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రావలసిన 15 రోజుల వేత్తనం, అలాగే ఒక్క నెల నోటీస్ పేమెంట్ మొత్తం కలిపి 58,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికుడు వెంకట సాయి రామ్ మాట్లాడుతూ నాకు మా కుటుంబానికి న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు...

# గంజాయి నిర్మూలనకు గళమెత్తిన జగద్గిరిగుట్ట వాసులు

**- గంజాయి లేని సమాజం నిర్మిద్దామని**





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..**
గంజాయి లేని సమాజం నిర్మిద్దామని జగద్గిరిగుట్ట కార్యాలయంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జగదీగుట్ట అన్ని బస్తిల కమిటీల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు హాజరై గంజాయి కి వ్యతిరేకంగా కలిసి పోరాటం చేద్దామని పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, బస్తి కమిటీల నాయకులు ముక్తకంఠంతో జగద్గిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో గంజాయి నిర్మూలన కోసం కలిసి పనిచేద్దామని, జగద్గిరిగుట్టలో గంజాయి అమ్మలనుకునే వారికి, సేవించాలనుకునే వారికి జగద్గిరిగుట్టలో కిరాయిలకు ఇవ్వద్దని, ఒకసారి గంజాయి కేసులో పట్టుబడితే జగద్గిరిగుట్ట నుండి బహిష్కరించాలని, అన్ని బస్తీలలో గంజాయి వ్యతిరేక కమిటీలను ఏర్పాటు చేసి బస్తీ ప్రజలను చైతన్యవంతం చేయాలని నేడు జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. అదేవిధంగా అన్ని రాజకీయ పార్టీలు బస్తీ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14న బాలల దినోత్సవం సందర్భంగా జగద్గిరిగుట్టలో మానవహారాన్ని వేలాది మందితో ఏర్పాటు చేయాలని ఇది ఆరంభం మాత్రమేనని రానున్న రోజుల్లో గంజాయి రహిత సమాజం నిర్మించడం కోసం ప్రజలంతా ఏకం కావాలని గంజాయి వ్యతిరేక కమిటీ నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో నాయకులను ప్రవీణ్ ఆహ్వానించగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అధ్యక్షతన సీనియర్ నాయకుడు యేసు రత్నంమండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శిలు హరినాథ్, రాములు కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు గణేష్, యువజన నాయకులు సాయి పంతుల, పవన్ రెడ్డి, జనసేన సతీష్, బిజెపిహనుమంతు చారి, రాజు యాదవ్, ప్రజానాట్య మండలి బాబు,ఏఐటీయూసీ శ్రీనివాస్, దుర్గయ్య, సదానంద, శ్రీనివాస్ నగర్ ఖయ్యూం,సీనియర్ జర్నలిస్ట్ తొండ వెంకట్, లెనిన్ నగర్ సదానందం, వనం రాజు, జీవి శ్రీనివాస్,రవీందర్ గౌడ్, మైసమ్మ నగర్ బసప్ప, రవి, రవీందర్ రెడ్డి బ్రహ్మానంద చారి,కృష్ణ గుడ్ మార్నింగ్ మురళి, సూరారం కాలనీ అధ్యక్షుడు సందీప్, అసిస్టెంట్ ప్రొఫెసర్ త్రివేణి, విశ్వబ్రాహ్మణ సంఘం మనోహర్ చారి, దిన బందు కాలనీ ప్రవీణ్, అంజయ్య నగర్ వెంకటేష్, హెల్పింగ్ హాట్స్ హెల్పింగ్ హార్ట్స్ విజయ్, రాజు ఇమామ్ నరసింహ సామిల్ నరసింహారెడ్డి శ్రీనివాస్ సుంకిరెడ్డి అన్ని బస్తీల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి ప్రజల విశేష స్పందన

**- ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం లయన్స్ క్లబ్ విక్రంపురి అధ్యక్షుడు తాళ్లపల్లి భాస్కర్ గౌడ్**
**- పద్మానగర్ ఫేస్%-%2లో ఘనంగా ప్రారంభమైన వైద్య శిబిరం**
**- ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక డివిజన్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్**







**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు**
ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా సికింద్రాబాద్ లయన్స్ క్లబ్ ఆఫ్ విక్రంపురి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ప్రజల విశేష స్పందనతో ఘనవిజయం సాధించింది. ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డా. తాళ్లపల్లి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం పద్మానగర్ ఫేస్%-%2 రింగ్ రోడ్ సర్కిల్ వద్ద ఘనంగా ప్రారంభించారు. ఈ శిబిరాన్ని స్థానిక కాలనీ, డివిజన్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్ లయన్స్ క్లబ్ పెద్దల సమక్షంలో ప్రారంభించారు. ఉదయం నుంచే వందలాది మంది ప్రజలు తరలివచ్చి వైద్య సేవలు పొందారు. ఆర్య హాస్పిటల్, లిటిల్ కిడ్స్ కేర్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో రక్తపోటు, చక్కెర, కొలెస్ట్రాల్, ఇసిజి తదితర పరీక్షలతో పాటు ఉచిత మందులు, వైద్య సలహాలు అందించబడ్డాయి. ఈ సందర్భంగా డా. తాళ్లపల్లి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ ు "పద్మానగర్ పరిసర ప్రాంతాలు స్లం ఏరియాలు కావడంతో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశ్యంతో ఈ శిబిరం ఏర్పాటు చేశాం అని చెప్పారు. ప్రజల ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించడం మా ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రతి ఒక్కరి ఇంటి వద్దకు సేవలు చేరేలా ప్రయత్నాలు కొనసాగిస్తాం" అని అన్నారు. ఆయనకు స్థానిక నాయకుడు దేవరకొండ శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దేవరకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ు "ప్రజల ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తాం అని చెప్పారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటే సమాజం అభివృద్ధి చెందుతుంది" అన్నారు. ఈ శిబిరంలో సుమారు 500 మంది ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకొని ఉచిత మందులు పొందారు. ప్రజల చప్పట్ల మధ్య "ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం" అనే నినాదంతో ఈ శిబిరం విజయవంతంగా ముగిసింది. శిబిరంలో పాల్గొన్న వైద్యులు:డా. స్వాతి రెడ్డి %-% ప్రసూతి, వంధ్యత్వ నిపుణు రాలు, తేజస్విని గౌడ్ %-% మధుమేహ నిపుణురాలు, ప్రమో ద్ %-% చర్మ, అందం నిపుణుడు, వెంకట రామిరెడ్డి %-% ఎముకలు, కీళ్ళ నిపుణుడు, సురేష్ మామిళ్ల %-% కుటుంబ వైద్య నిపుణుడు, శ్రావణి %-% శిశు వైద్య నిపుణురాలు, ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన వారు: జిల్లా గవర్నర్ లయన్ ఎస్. సైరాం రాజు, జిల్లా సమన్వయకర్త లయన్ ఎస్.ఎన్. రెడ్డి భీమిడి, మొదటి ఉప గవర్నర్ లయన్ శైలజా నాయర్, రెండవ ఉప గవర్నర్ లయన్ అవంతి రెడ్డి భీమిడి, క్యాబినెట్ కార్యదర్శి లయన్ వినోద్ కుమార్, ఖజానాదారు లయన్ యువకుమార్ గుడివాడ, జిల్లా సేవా సమన్వయకర్త లయన్ శ్రీనివాస్ పులిపాలుపులా తదితరులు పాల్గొన్నారు. స్థానిక నిర్వాహకులు: అధ్యక్షుడు డా. తాళ్లపల్లి భాస్కర్ గౌడ్, కార్యదర్శి స్వతంత్ర రెడ్డి, ఖజానాదారు రవీందర్ రెడ్డి, ప్రోగ్రాం నిర్వాహకుడు కె. శ్రీనివాస్ రెడ్డి తదితరులు. ప్రజల ఆరోగ్యమే దేశ అభివృద్ధికి పునాది అని ఈ సందర్భంగా నిర్వాహకులు పేర్కొన్నారు.

# ఘనంగా కైసర్‌నగర్‌లో సాదుల వేణు జన్మదిన వేడుకలు

**- ఏడు బ్లాక్‌ల నివాసులు, మహిళా మండలి సభ్యుల సమక్షంలో జన్మదిన వేడుకలు**







**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**
కైసర్‌నగర్ డబుల్ బెడ్‌రూమ్‌ల సంక్షేమ సంఘ అధ్యక్షుడు సాదుల వేణు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఏడు బ్లాక్‌ల నివాసులు పెద్ద ఎత్తున పాల్గొని వేణు కి పూలమాలలు వేసి, కేక్ కట్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రత్యేకంగా ఏడు బ్లాక్‌ల అధ్యక్షులు వేణు కి పూల బొకేలు అందజేసి, ఆయన సమాజ సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ సందర్భంగా మహిళా మండలి సభ్యులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళా మండల అధ్యక్షురాలు జై సరిత యాదవ్ ఆధ్వర్యంలో సరోజిని, ఆస్మా, ఉమా, దుర్గ, కవిత, లావణ్య, లక్ష్మి, రమ, ఆదిలక్ష్మి తదితరులు ప్రత్యేక కేక్ , బొకేలు అందజేశారు. ఈ వేడుకలో సాజిద్, రాజేష్, బ్రహ్మనాయుడు, శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, లక్ష్మీ శ్రీనివాస్, నరేం దర్ రెడ్డి, తిరుమల శ్రీనివాస్, ప్రసాద్, సుల్తాన్, హుస్సేన్, సలీం, ఖయ్యూం, డేవిడ్ రాజ్, ఆరుష్ రాజ్ తదితరులు పాల్గొని వేణు కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ, "కైసర్‌నగర్ నివాసుల ప్రేమాభిమానాలు నా జీవితంలో అతి విలువైన వరం అని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాల్లో మరింత కృషి చేస్తాను" అని చెప్పారు. వేడుకలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఆనందభరితంగా వేణు శుభాకాంక్షలు తెలియజేశారు.

# యూసుఫ్‌గూడలో భారీగా దొంగ ఓట్లు.. పోలీసులపై బీఆర్ఎస్ నేతలు ఫైర్




**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు పోలింగ్ కొనసాగుతోంది. ఓడిపోతామని తెలిసీ యూసుఫ్‌గూడ డివిజన్‌లో కాంగ్రెస్ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వ్యక్తులను తీసుకొచ్చి దొంగ ఓట్లు వేయిస్తున్నారు కాంగ్రెస్ నేతలు. ఈ విషయాన్ని గ్రహించిన బీఆర్ఎస్ నేతలు.. దొంగ ఓటర్లను పట్టుకున్నారు. భారీగా మహిళా ఓటర్లు పట్టుబడ్డారు. వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నప్పటికీ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. ఎల్బీనగర్ మహిళా యూసుఫ్‌గూడలో ఓటు వేసిందని బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఎన్నికల అధికారులు, పోలీసులు దొంగ ఓట్లు వేసే వారికి సహకరిస్తున్నారు. ఓటరు జాబితాలో ఉన్న వ్యక్తులకు ఐడీ కార్డులో ఉన్న వ్యక్తులకు స్పష్టమైన తేడా ఉందని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. ఎన్నికల అధికారులు, పోలీసులను నిలదీస్తున్న బీఆర్ఎస్ నేతలను అక్కడ్నుంచి బలవంతంగా పంపిస్తున్నారు పోలీసులు. శ్రీనగర్ కాలనీలోని అమరావతస్కూల్ వద్ద బూత్ 235%-%240లో భారీగా ఫేక్ ఓట్లు వేస్తూ దొరికిన మహిళలను బీఆర్ఎస్ నాయకులు పట్టుకున్నారు. కృష్ణానగర్‌లో ఫేక్ ఓట్లు వేయడానికి వచ్చిన వాళ్లను పట్టుకున్నారు. మాకు దొంగ ఓట్ల గురించి అవసరం లేదు.. మీరు ఇక్కడి నుండి వెళ్ళిపొండి అంటూ బీఆర్ఎస్ నాయకులపై పోలీసుల ప్రతాపం చూపించారు. ఇక బోరబండ డివిషన్‌లో బస్టాప్ వద్ద ఉన్న పోలింగ్ కేంద్రం వద్ద ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి, అచ్చంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ తిరిగారు. వారిని అడ్డుకోకుండా పోలీసులు భద్రత కల్పించారు.

# ఖగోళంలో ఏం జరుగుతోంది.. వందేండ్ల క్రితం కనిపించిన ప్లానెట్ 9 ఏమైపోయింది?



ఈ నేల నాది, ఈ ఇల్లు నాది అనుకునే భావనల నుంచి కాస్త బయటకు వచ్చి%ొ% చీకటివేళ ఆకసాన్ని చూస్తే, పలకరిస్తున్నట్టుగా మిణుకుమిణుకుమనే తారలు. వాటి మధ్య సొట్టబుగ్గలతో జాబిలి, ఆ జాబిలికి కాస్త దూరంగా స్థిరంగా కాంతిని ప్రతిఫలించే గ్రహాలు. ఇప్పుడంటే నేల మీద పరుగులు పెరిగి, నింగి వంక చూసే తీరిక, ఓపిక ఉండటం లేదు కానీ%ొ% ఒకప్పుడు ఆకాశం వంక చూడటం, గ్రహగతులను గమనించడం చాలామందికి తెలిసిన విద్యగానే ఉండేది. అలా చూస్తూనే గ్రహాలను, నక్షత్రాలను వేర్వేరుగా గుర్తించారు. మన సౌరకుటుంబంలో ఉన్న బుధుడు, శుక్రుడు, భూమి, అంగారకుడు, గురుడు, శని గ్రహాలను కేవలం కంటి చూపుతోనే కనిపెట్టారు అంటే ఆశ్చర్యంగా ఉండ వచ్చు. యురేనస్, నెప్ట్యూన్, ప్లూటోలను మాత్రమే టెలిస్కోప్ సాయంతో కనుగొన్నారు. వాటిలో ప్లూటో.. గ్రహం హోదాను కోల్పోయాక నవగ్రహాలు కాస్తా అష్టగ్రహ కూటమిగా మిగిలిపోయాయి. కథ ఇక్కడితో ఆగలేదు. నెప్ట్యూన్ ఆవల ఓ భారీ గ్రహం ఉందనే వార్తలు ఆసక్తి కలిగిస్తున్నాయి. ఆ గ్రహపు స్థితిగతుల మీద కచ్చితమైన సమాచారం లేకపోయినా%ొ% దాని ఉనికి మీద మాత్రం సందేహాలు వీడిపోతున్నాయి. అంతరిక్షంలో ఏం జరుగుతున్నదో, ఆకాశంలో ఎక్కడ ఏముందో తెలుసుకునేందుకు ఇప్పుడు సవాలక్ష మార్గాలున్నాయి. కానీ ఒకప్పుడు కేవలం కంటిచూపు, మస్తిష్కంలో సాగే విశ్లేషణలు, తాళపత్రాల మీద లెక్కలే ఆధారంగా ఉండేవి. టెలిస్కోప్ వచ్చాక, ఆవిష్కరణల వేగం పుంజుకుంది. హాన్స్ లిపర్‌షే అనే డచ్ అద్దాల వ్యాపారి, 1608లో టెలిస్కోప్‌ను కనుగొన్నాడు. దాన్ని గెలీలియో ఖగోళ పరిశోధనకు అనువుగా మార్చాడు. అయినా ఓ కొత్త గ్రహాన్ని కనుగొనడానికి దాదాపు రెండు శతాబ్దాలు పట్టింది. విలియమ్ హర్షల్ అనే శాస్త్రవేత్త 1781లో యురేనస్ గ్రహాన్ని కనిపెట్టాడు. దాంతోపాటే కొన్నివేల ఖగోళ పదార్థాలనీ కనిపెట్టాడు హర్షల్. అప్పటిదాకా ఆరు గ్రహాల జాబితానే వల్లె వేస్తున్న పిల్లలు యురేనస్ పేరును బట్టీపట్టసాగారు. సౌర కుటుంబంలోకి కొత్తగా చేరిన ఈ యురేనస్‌ను గమనించేందుకు ఖగోళ శాస్త్రవేత్తలంతా తమ టెలిస్కోప్‌లను ఆ దిశగా ఎక్కుపెట్టారు. అయితే దాని భ్రమణాన్ని పరిశీలించినవారికి ఏదో తేడా కనిపించింది. దాని ఆవల ఉన్న మరో వస్తువేదో యురేనస్ గతిని ప్రభావితం చేస్తున్నట్టు అనిపించింది. ఆ లెక్కల ఆధారంగా యురేనస్ అవతల గమనించినప్పుడు నెప్ట్యూన్ బయటపడింది. గ్రహాల జాబితా పెరిగింది. నెప్ట్యూన్ తర్వాత కూడా మరో గ్రహం ఉంది అనే అనుమానానికి కూడా ఈ సిద్ధాంతమే కారణం. నెప్ట్యూన్ గతిని మరో గ్రహమేదో ప్రభావితం చేస్తున్నది అనుకున్నప్పుడు అది ప్లూటో ఏమో అనుకున్నారు. కానీ ప్లూటోకి అంత శక్తి లేదని తర్వాత అర్థమైపోవడంతో మరో గ్రహం కోసం అన్వేషిస్తున్నారు. వందేండ్ల క్రితమే లోవెల్ అనే శాస్త్రవేత్త నెప్ట్యూన్ ఆవలి గ్రహానికి, ప్లానెట్ %శ% అని పేరు పెట్టాడు. అమెరికాకు చెందిన ఈ లోవెల్ చిత్రమైన మనిషి. రచయిత, వ్యాపారవేత్త, గణిత శాస్త్రవేత్త అయిన లోవెల్ కుజగ్రహం మీద కనిపించే చారలను ఆనకట్టలుగా భావించాడు. ఆధునిక నాగరికతకు చెందినవారు అక్కడ ఉంటూ, ఆ ఆనకట్టలను నిర్మించారని నమ్మాడు. తన నమ్మకాన్ని ప్రచారం చేస్తూ ఏకంగా మూడు పుస్తకాలు రాశాడు. నెప్ట్యూన్ ఆవల ఓ మార్మిక గ్రహం ఉందనీ, దాని పేరు ప్లానెట్ ఎక్స్ అనీ చెప్పుకొచ్చాడు. లోవెల్ మాటల్ని ఎవరూ ఖాతరు చేయలేదు కానీ, ప్లానెట్ ఎక్స్ అన్న పేరు మాత్రం స్థిరపడిపోయింది. తర్వాత కాలంలో దీని గురించి విస్తృతమైన పరిశోధనలు చేసిన బ్రౌన్, బెటిజిన్ అనే శాస్త్రవేత్తలు ఈ గ్రహానికి పెర్స్యూబర్, జార్జ్ లాంటి రకరకాల పేర్లు సూచించారు. నెప్ట్యూన్ ఆవల ఉన్న ఖగోళ వస్తువులన్నిటినీ కూడా ట్రాన్స్ నెప్ట్యూనియన్ ఆబ్జెక్ట్స్ పేరుతో పిలుస్తున్నారు. వాటిలో ఈ గ్రహమూ ఒకటి. ఖగోళంలో ఓ వస్తువు ఉనికిని స్పష్టంగా నిరూపించేంతవరకు దానికి పేరు పెట్టేందుకు అంతర్జాతీయ ఖగోళ సమాఖ్య ఒప్పుకోదు. కాబట్టి ఈ గ్రహానికి ఇంతవరకు ఏ పేరూ స్థిరపడలేదు. ప్రస్తుతానికి ప్లానెట్ 9 పేరుతో శాస్త్రవేత్తలు దీని గురించిన సమాచారాన్ని పంచుకుంటున్నారు. 1 ఓ అంచనా ప్రకారం మొదట్లో ఈ గ్రహం గురుడు, శని లాంటి భారీ గ్రహాలకు దగ్గర్లో ఉండేది. వాటి గురుత్వాకర్షణ శక్తి వల్ల ఏ ఇతర గ్రహం కూడా, ఆ మార్గంలోకి రాకుండా ఉంటాయి. అలా ప్లానెట్ 9, క్రమంగా పెద్ద గ్రహాల నుంచి తప్పుకొని, దూరంగా వెళ్లిపోయిందని అంటారు. 2 మరో సిద్ధాంతం ప్రకారం ప్లానెట్ 9, ఇతర నక్షత్రానికి చెందిన గ్రహం. కానీ సూర్యుడి ఆకర్షణ వల్ల, మన సౌర కుటుంబంలోకి వచ్చి చేరింది. 3 వాయువులు, ధూళికణాల కలయికతో అక్కడికక్కడే ఈ గ్రహం ఏర్పడిందని మరో ఊహ. 4 సౌర కుటుంబం ఏర్పడే సమయంలో ఇతర గ్రహాల్లాగానే ఈ ప్లానెట్ 9 ఏర్పడిందనీ, అయితే ఓ గ్రహంగా రూపాంతరం చెందకుండానే అసంపూర్ణంగా మిగిలిపోయిందనీ ఇంకో మాలయంలో కలవరంసౌర కుటుంబంలో గ్రహాలన్నీ ఏర్పడిపోయాక మిగిలిన శకలాలన్నీ ఒక వలయంలా ఏర్పడి తిరుగుతున్నాయి. వాటిని కనుగొన్న శాస్త్రవేత్త పేరుమీదుగా, దానికి కైపర్ బెల్ట్ అని పేరు పెట్టారు. వీటిలో కొన్ని రాతితో, కొన్ని లోహాలతో, మరికొన్ని గడ్డకట్టిన వాయువులతో ఉంటాయి. యురేనస్ గ్రహాన్నీ, అలాగే కైపర్ బెల్టులో ఉన్న సెడ్నా లాంటి పదార్థాలను ఒక భారీ గ్రహమేదో ప్రభావితం చేస్తున్నదని గ్రహించారు. ఓ 11 ఖగోళ పదార్థాలు ఒకే దిశలో, ఒకే వేగంతో కదులుతుండటం ఈ సిద్ధాంతానికి బలాన్నిచ్చింది. కాలిఫోర్నియాకు చెందిన మైక్ బ్రౌన్, కాన్‌స్టాంటిన్ బెటిజిన్ ఈ గ్రహపు పరిణామాన్ని కూడా అంచనా వేసే ప్రయత్నం చేశారు. మన భూమి కంటే ఈ గ్రహం 5-6 రెట్లు బరువుగా ఉంటుందని, 2-4 రెట్లు అధిక పరిమాణంతో ఉండవచ్చనీ తేల్చారు. అది మొదలు ఎంతోమంది శాస్త్రవేత్తలు ఈ గ్రహం గురించి మరిన్ని వివరాలను ఊహిస్తున్నారు. వీటి విషయంలో వేర్వేరు శాస్త్రవేత్తల లెక్కలు వేర్వేరుగా ఉన్నాయి కానీ ఊహ కోసం ఓసారి వాటిలో ముఖ్యమైనవాటిని చూద్దాం. అతుకుల వెతుకులాటసాంకేతికత ఇంతలా అభివృద్ధి చెందిన సమయంలో ఓ పెద్ద గ్రహం మన కళ్లు కప్పి తిరగడం ఆశ్చర్యంగా ఉండవచ్చు. కానీ ఈ అనంత విశ్వంలో మన ఉనికి పిపీలికమే అని చెప్పేందుకు, ఈ గ్రహాన్ని కనిపెట్టలేకపోవడమే ఓ పెద్ద ఉదాహరణ. నెప్ట్యూన్‌కు సూర్యుడికి మధ్య ఎంత దూరం ఉందో%ొ% నెప్ట్యూన్ నుంచి అంతకు 13-26 రెట్ల దూరంలో ఈ తొమ్మిదో గ్రహం ఉంది. అల్లంత దూరంలో ఉన్న గ్రహం నుంచి ప్రతిఫలించే కాంతి చాలా చాలా తక్కువగా ఉంటుంది. ప్లూటో కంటే 600 రెట్లు కాంతిహీనంగా ఈ గ్రహం ఉంటుందని అనుమానం. పైగా ఇది సూర్యుని చుట్టూ దీర్ఘవృత్తాకారంలో తిరుగుతుంది కాబట్టి, బాగా దూరంగా వెళ్లినప్పుడు దాన్ని కనిపెట్టడం కష్టం! అయినా పట్టు విడవకుండా వేర్వేరు మార్గాలలో ప్లానెట్ 9 ఉనికిని కనిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. వేద వ్మాయంలో గ్రహగతుల గురించి విస్తారమైన విశ్లేషణలు కనిపిస్తాయి. ఖగోళ శాస్త్రం నక్షత్రంగా తేల్చిన సూర్యుణ్ని జ్యోతిశ్శాస్త్రం గ్రహంగా పేర్కొన్నది. సూర్యుడు, చంద్రుడు, కుజుడు, బుధుడు, గురువు, శుక్రుడు, శని ఏడు గ్రహాలతోపాటు రాహువు, కేతువును ఛాయా గ్రహాలుగా చెబుతున్నది. ఈ గ్రహాలన్నిటికీ రవిని రాజుగా నిర్ణయించింది. ఆయా గ్రహాలకు భావాలను నిర్దేశించింది. ద్వాదశ రాశుల్లో గ్రహ గమనాన్ని బట్టి.. ఫలితాలు నిర్దేశించింది. రవి కాంతి ఛత్రంలోకి వెళ్లిన గ్రహాలు తమ శక్తిని పేర్కొన్నాయి. అతుకుల వెతుకులాటసాంకేతికత ఇంతలా అభివృద్ధి చెందిన సమయంలో ఓ పెద్ద గ్రహం మన కళ్లు కప్పి తిరగడం ఆశ్చర్యంగా ఉండవచ్చు. కానీ ఈ అనంత విశ్వంలో మన ఉనికి పిపీలికమే అని చెప్పేందుకు, ఈ గ్రహాన్ని కనిపెట్టలేకపోవడమే ఓ పెద్ద ఉదాహరణ. నెప్ట్యూన్‌కు సూర్యుడికి మధ్య ఎంత దూరం ఉందో%ొ% నెప్ట్యూన్ నుంచి అంతకు 13-26 రెట్ల దూరంలో ఈ తొమ్మిదో గ్రహం ఉంది. అల్లంత దూరంలో ఉన్న గ్రహం నుంచి ప్రతిఫలించే కాంతి చాలా చాలా తక్కువగా ఉంటుంది. కనిపెట్టడం కష్టం! అయినా పట్టు విడవకుండా వేర్వేరు మార్గాలలో ప్లానెట్ 9 ఉనికిని కనిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. వేద వ్మాయంలో గ్రహగతుల గురించి విస్తారమైన విశ్లేషణలు కనిపిస్తాయి. ఖగోళ శాస్త్రం నక్షత్రంగా తేల్చిన సూర్యుణ్ని జ్యోతిశ్శాస్త్రం గ్రహంగా పేర్కొన్నది. సూర్యుడు, చంద్రుడు, కుజుడు, బుధుడు, గురువు, శుక్రుడు, శని ఏడు గ్రహాలతోపాటు రాహువు, కేతువును ఛాయా గ్రహాలుగా చెబుతున్నది. ఈ గ్రహాలన్నిటికీ రవిని రాజుగా నిర్ణయించింది. ఆయా గ్రహాలకు భావాలను నిర్దేశించింది. ద్వాదశ రాశుల్లో గ్రహ గమనాన్ని బట్టి.. ఫలితాలు నిర్దేశించింది. రవి కాంతి ఛత్రంలోకి వెళ్లిన గ్రహాలు తమ శక్తిని కోల్పోతాయని.. గ్రహరాజు ప్రభావం అలాంటిదని పలు జ్యోతిష గ్రంథాలు పేర్కొన్నాయి.

# కేఎస్ పీపీలో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన విద్యా షా 'రంగ్ సుఫియానా'

- ప్రఖ్యాత భారతీయ గాయని, స్వరకర్త, రచయిత్రి విద్యా షా సూఫీ సంగీతం 'రంగ్ సుఫియానా'









**పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:** మంగళవారం హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ)లో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. 'సంస్కృతి' పేరిట కేఎస్ పీపీ నిర్వహిస్తున్న తొలి సాంస్కృతిక కార్యక్రమం ఇది. దక్షిణ భారత కుటుంబంలో జన్మించి, కర్ణాటక సంగీతంలో శిక్షణ పొందిన విద్యా షా విభిన్న సంగీత సంప్రదాయాలను సమాన అభిరుచితో సాధన చేశారు. తుమ్రీ, దాద్రా లేదా సూఫీ అయినా దాని స్ఫూర్తిలో పూర్తిగా మునిగిపోయినప్పుడే నిజమైన సంగీతం ప్రారంభమవుతుందని ఆమె విశ్వసిస్తారు. 'సంగీతం హృదయాలను తాకుతుంది. ఆ భావోద్వేగ సంబంధం అన్నింకాల సంగీతానికి సారాంశం' అని ఆమె తన ప్రదర్శన సమయంలో నిరూపించడమే గాక, తన హృదయపూర్వక ప్రదర్శనలు, సంభాషణల ద్వారా ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సారంగిపై కమల్ అహ్మద్, తబలాపై సర్దార్ ఖాన్, కీబోర్డుపై ఉమర్ ఖాన్, ప్యాడ్ లో మానస్ దాస్ గుప్తా తదితరులు విద్యా షాకు సహకారం అందించారు. కళాకారిణి గురించి: న్యూఢిల్లీకి చెందిన ప్రముఖ గాయని, స్వరకర్త విద్యా షా, ఉత్తర భారత శాస్త్రీయ సంప్రదాయాలలో విద్వాంసులు శుభ ముద్గల్, ముజాహిద్ హుస్సేన్ ఖాన్, శాంతి హిరానంద్ ల వద్ద శిక్షణ పొందే ముందు కర్ణాటక సంగీతాన్ని కూడా నేర్చుకున్నారు. ఆమె తాన్సేన్ సమరోహ్ (గ్వాలియర్), ది కెన్నెడీ సెంటర్ (వాషింగ్టన్ డీసీ), ది ఆసియా సొసైటీ (న్యూయార్క్), ది బోడే మ్యూజియం (బెర్లిన్) వంటి ప్రతిష్టాత్మక వేదికలలో ప్రదర్శనలు ఇచ్చారు. ఆమె చేపట్టిన ప్రాజెక్టు- 'ఉమెన్ ఆన్ రికార్డ్'కు చార్లెస్ వాలెస్ అవార్డుతో పాటు, భారత ప్రభుత్వం నుంచి సీనియర్ ఫెలోషిప్ గ్రహీత అయిన విద్యా షా రచన గ్రామోఫోన్ యుగం నుంచి తొలి మహిళా ప్రదర్శనకారుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకుంది. భక్తి కవయిత్రులపై ఆమె చేసిన పరిశోధన ఠాగూర్ స్కాలర్ షిప్ (2023)ను కూడా అందుకుంది. 'జల్సా: ఇండియన్ ఉమెన్స్ జర్నీ ఫ్రమ్ ది సలోన్ టు ది స్టూడియో' (తులిక బుక్స్) రచయిత్రి విద్యా షా. గోవా విశ్వవిద్యాలయంలో (2016-20) భారతీయ సంగీతం కోసం నానా షిర్గావ్కర్ చైర్ ప్రొఫెసర్ గా ఆమె పనిచేశారు. 'మాంటో' చిత్రంలో 'బోల్ కే లబ్ ఆజాద్ హై తేరే' పాటతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టారు. ప్రస్తుతం, ఆమె భారతదేశ అస్పృశ్య సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడి, ప్రోత్సహించడానికి అంకితమైన భూమా ట్రస్టుకు డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు.

# తుఫాను బాధితులకు తక్షణ సాయంగా రూ.12.99 కోట్లు విడుదల



**హైదరాబాద్, నవంబర్ 11:** మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన వరద బాధితుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వరద బాధిత కుటుంబాలకు రూ.12.99 కోట్లు తక్షణ సాయం అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఈరోజు (మంగళవారం) ఉత్తర్వులు జారీ చేసింది. మొంథా తుఫాను ప్రభావంతో ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురిసిన విషయం తెలసిందే. ఈ క్రమంలో వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు తక్షణ సాయం అందిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలతో దెబ్బతిన్న ఇళ్ళకు రూ.15,000 చొప్పున సాయం అందిస్తూ రెవిన్యూ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. జిల్లా కలెక్టర్లు పంపించిన నివేదికల ప్రకారం 15 జిల్లాల్లో 8662 ఇండ్లు దెబ్బతినగా.. వీరికి తక్షణ సాయంగా రూ.12.99 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా బాధిత కుటుంబాల బ్యాంక్ ఖాతాలో జమ చేయనున్నారు. కాగా.. అక్టోబర్ 27 నుంచి 30 వరకు వరుసగా నాలుగు రోజులు రాష్ట్రంలోని 16 జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. వరంగల్, హన్మకొండ, వికారాబాద్, వనపర్తి, రంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, ములుగు, మహబూబాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కోతగూడెం, నల్గొండ జిల్లాలు భారీ వర్షాలకు తీవ్రంగా ప్రభావితమైన విషయం తెలిసిందే.

# దుర్గం చెరువులో అక్రమ పార్కింగ్ పేదలకో నీతి పెద్దలకో నీతా హైడ్రా అధికారులపై అనుమానాలు



**కొండాపూర్ :** చెరువుల్లో ఇండ్లను నిర్మించుకున్నారంటూ కూల్చివేస్తున్న హైడ్రా అధికారుల కు ఏకంగా చెరువులోని అక్రమ పార్కింగ్‌ను చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఐటీకి కేరాఫ్‌గా, పర్యాటకానికి పేరొందిన దుర్గం చెరువులో అక్రమంగా మట్టి నింపి, వందలాది ప్రైవేట్ బస్సులనుకొంతకాలంగా పార్కింగ్ చేస్తున్నారు. పేద, మధ్య తరగతి ప్రజలపై విరుచుకుపడుతున్న హైడ్రా సైతం అటుగా చూడక పోవడంపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల కనుసన్నల్లోనే అక్రమ పార్కింగ్ కొనసాగుతుందా అన్న ఆరోపణలు వినబడుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దితే.. ప్రస్తుతమున్న కాంగ్రెస్ ప్రభుత్వం దుర్గం చెరువు అభివృద్ధిని గాలికొదిలేసింది. డ్రైనేజీ మురుగు నీరు చేరుతుండడంతో వాకర్స్, సందర్శకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవలే చెరువులోని నీటిలో ఆక్సిజన్ లెవెల్స్ పూర్తిగా తగ్గిపోవడంతో చేపలు చనిపోయాయి. దీనిపై సోషల్ మీడియా వేదికగా అధికారులను, ప్రభుత్వాన్ని ప్రశ్నించినప్పటికీ ఎలాంటి స్పందన లేకుండా పోయింది

పార్కింగ్ పై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాం : ఇరిగేషన్ ఈఈ

దుర్గం చెరువులో అక్రమ పార్కింగ్ పై ఫిర్యాదు అందిందని ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. దీనిపై నాలుగు రోజుల క్రితం శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేశాం. వెంటనే అక్రమ పార్కింగ్ కు పాల్పడుతున్న వారిపై తగు చర్యలు తీసుకుంటాం. చెరువులోని మట్టిని తొలగించి, అభివృద్ధిలోకి తీసుకొస్తామని వెల్లడించారు.

# ఉగ్రవాది మొయినుద్దీన్ విచారణలో సంచలన విషయాలు




**హైదరాబాద్:** అరెస్టైన ఉగ్రవాది డాక్టర్ మొయినుద్దీన్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. గుజరాత్ ఏటీఎస్ బృందం రాజేంద్రనగర్ ప్రాంతంలో సయ్యద్ మొయినుద్దీన్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. విచారణలో కీలక సమాచారం బయటకు వచ్చినట్టు తెలుస్తోంది. సమాచారం ప్రకారం, మొయినుద్దీన్ భారీ స్థాయిలో విషప్రయోగం చేసి చంపాలని కుట్ర పన్నినట్లు వెల్లడైంది. అతను రెసిన్ అనే ప్రాణాంతక రసాయనాన్ని తయారు చేస్తున్నాడని పోలీసులు తెలిపారు. ఈ విషాన్ని దేవాలయాల నీటి ట్యాంకుల్లో, పబ్లిక్ వాటర్ ట్యాంక్‌లో కలిపి పెద్ద ఎత్తున ప్రజలను చంపాలని కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. మొయినుద్దీన్ నుంచి రెసిన్ తయారీలో ఉపయోగించే పలు రసాయన పదార్థాలను గుజరాత్ ఏటీఎస్ స్వాధీనం చేసుకుంది. మొయినుద్దీన్ పాకిస్తాన్ నుంచి వచ్చిన హ్యాండ్లర్ ఆదేశాల మేరకు ఈ విషాన్ని తయారు చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. దానికి సంబంధించిన డిజిటల్ ఆధారాలు కూడా లభించినట్టు అధికారులు తెలిపారు. సయ్యద్ మొయినుద్దీన్ చైనాలో పూర్తి చేసి హైదరాబాద్‌కు తిరిగి వచ్చి, ఆన్‌లైన్ ట్రీట్‌మెంట్ పేరుతో వైద్య సేవలు అందిస్తున్నాడు. అతనితో పాటు గుజరాత్ ఏటీఎస్ నలుగురిని అరెస్ట్ చేసింది. మోయినుద్దీన్ నుండి మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి ప్రత్యేక బృందం విచారణ జరుపుతోంది.

# ఆరోపణలు, విమర్శలతో ప్రశాంతంగా జూబ్లీహిల్స్ పోలింగ్ ఈసీకి అధికార, విపక్షాల ఫిర్యాదు



**జూబ్లీహిల్స్ :** ఎన్నికను అటు అధికార పార్టీ.. ఇటు విపక్ష పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో పోలింగ్ సందర్భంగా పలుచోట్ల పార్టీల మధ్య గొడవలు జరిగాయి. మరోవైపు ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నేతలు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గొడవలకు దిగడంతో పాటు స్థానికేతరులను ప్రచారం కోసం తిప్పుతున్నారంటూ బీఆర్ఎస్ నేతలపై ఎన్నికల సంఘానికి కంప్లైంట్ చేసింది కాంగ్రెస్ పార్టీ. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో పాటు ఆ పార్టీ కార్పొరేటర్లపై చర్యలు తీసుకోవాలని తన ఫిర్యాదులో కోరింది కాంగ్రెస్ పార్టీ. అటు బీఆర్ఎస్ నేతలు కూడా కాంగ్రెస్‌పై ఈసీకి ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నియోజకవర్గంలో తిరుగుతూ ఓటర్లను ప్రలోభ పెడుతున్నారని కంప్లైంట్‌లో ఆరోపించింది బీఆర్ఎస్. జూబ్లీహిల్స్‌లో గెలుపు కోసం తెలంగాణ ఎమ్మెల్యేలు దిగజారి ప్రవర్తిస్తున్నారు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు..పోలింగ్ స్లిప్పులు పట్టుకొని నోట్ల కట్టలతో ఓటర్లను ప్రలోభ పెడుతున్నారని ఆరోపించిన బీఆర్ఎస్ నేతలు..ఈ ప్రవర్తనతో కాంగ్రెస్ తన ఓటమిని ఒప్పుకుందని చెప్పారు. జూబ్లీహిల్స్ పోలింగ్‌లో రిగ్గింగ్ జరుగుతోందని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. కాంగ్రెస్‌కి ఓటేయకపోతే బయట తిరగనివ్వం అంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని.. నియోజకవర్గంలో రౌడీషీటర్లు తిరుగుతున్నారని ఆమె ఆరోపించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు, ఎమ్మెల్యేలకు ఇక్కడ పనేంటి అని సునీత ప్రశ్నించారు. అయితే బీఆర్ఎస్ నేతలు అసత్య ఆరోప ణలు చేస్తున్నార న్నారు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్. ఈసీ నిబంధనల ప్రకారమే తమ పార్టీ నేతలు నడుచు కుంటు న్నారని..తమ పార్టీ నేతలు ఎవరూ నియోజకవర్గంలో లేరని చెప్పారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఓటర్లకు డబ్బులు పంచుతున్నారని బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ఆరోపించారు. ఆ రెండు పార్టీల నేతలు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నా కూడా పోలీసులు పట్టించుకోవడం లేదని. దొంగ ఓట్లు వేస్తున్నా కూడా అధికారులు చర్యలు తీసుకో వడం లేదని ఆరోపించారు. పోలింగ్ సందర్భంగా పలుచోట్ల పరస్పరం ఘర్షణకు దిగారు మూడు పార్టీల కార్యకర్తలు. బోరబండ స్వరాజ్ నగర్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల మధ్య వివాదం చెలరేగింది. కార్పొరేటర్ ఫసియుద్దీన్ తమపై దాడి చేశారంటూ ఆందోళనకు దిగారు బీఆర్ఎస్ కార్యకర్తలు. దీంతో అక్కడికి చేరుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి సునీతను అడ్డుకున్నారు పోలీసులు. ఇక వెంగళరావు నగర్ పోలింగ్ బూత్ నెంబర్ 120 దగ్గర ఓటర్లకు బీఆర్ఎస్ కార్యకర్తలు డబ్బులు పంచుతున్నారంటూ గొడవకు దిగారు కాంగ్రెస్ కార్యకర్తలు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. ఇదే ఏరియాలో సత్తుపల్లి భర్త దయానంద్‌పై ఆర్వోకి ఫిర్యాదు చేశారు నేతలు. వెంగళరావునగర్ పోలింగ్ బూత్ దగ్గర ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని ఆరోపించించింది బీఆర్ఎస్. బీఆర్ఎస్ ఏజెంట్లను బూత్‌లోకి పంపి తనను అడ్డుకున్నారంటూ షేక్‌పేట్ డివిజన్‌లో పోలీసులతో వాగ్వాదానికి దిగారు కాంగ్రెస్ నేత సత్యనారాయణ. కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడితో పాటు పోలీసులు సత్యనారాయణకు సర్ది చెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

# సూర్యాపేటలో భద్రతా సిబ్బంది విస్తృత తనిఖీలు




**సూర్యాపేట టౌన్, నవంబర్ 11 :** దేశ రాజధాని నగరం ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల సంఘటన నేపథ్యంలో సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది మంగళవారం సూర్యాపేట పట్టణంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా పౌరుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తూ ఈ తనిఖీలు చేశారు. డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు కొత్త బస్టాండ్, హైటెక్ బస్టాండ్ ప్రాంగణాల్లో విస్తృత తనిఖీలు చేపట్టింది. బస్సులు నిలుపు ప్రాంగణాలను, దుకాణాలు, బస్సులు, ప్రయాణికుల లగేజీ, అనుమానిత వ్యక్తులను తనిఖీ చేశారు. పట్టణంలో మెరుగైన భద్రత కల్పించడం, డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల అక్రమ రవాణా నివారణ కోసం విస్తృతమైన తనిఖీలు నిర్వహించారు. గుర్తింపు నిర్ధారణ వ్యక్తులకు, అనుమానితులకు లాడ్జ్ ల నందు వసతి ఇవ్వవద్దని నిర్వాహకులకు సూచించారు.

# రేవంత్ రెడ్డి రౌడీయిజానికి మచ్చుతునక ఈ ఉప ఎన్నిక



**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి రౌడీయిజానికి మచ్చుతునన జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక అని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ మంత్రులంతా తిరిగారు. దుర్మార్గమైన రీతిలో ఎన్నికలు నిర్వహించారు అని ఆయన అన్నారు. తెలంగాణ భవన్‌లో దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతతో పాటు ఆమె పిల్లలను బెదిరించారు. 139 డ్రోన్లు పెట్టామన్నారు.. సందు సందులో గూండాలున్నారు. అయినా కూడా యువకులు, మహిళలు భారీగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్‌లో రాయలసీమ, బీహార్ మాదిరిగా అరాచకం జరిగింది. ఈ ఎన్నికలో విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేశారు. లక్ష మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. డబ్బు వద్దన్న ఓటర్లను బెదిరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ ఉందా..? లేదా..? 20 సార్లు ఫిర్యాదు చేస్తే ఈసీ స్పందించలేదు. మంత్రులందరూ ఎలక్షన్ రూల్స్‌ను ఉల్లంఘించారు అని దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. రాత్రికి రాత్రే వందల మంది దొంగ ఓటర్లను తీసుకొచ్చారు. బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టారు. బీఆర్ఎస్ నేతలను బెదిరించి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. ఇటువంటి ఎన్నిక గతంలో ఎన్నడూ చూడలేదు. రేవంత్ రెడ్డికి ప్రజల మీద నమ్మకం పోయింది. ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేశాడు. తెలంగాణలో రౌడీయిజం చూపించబోతున్నారు. ఎలక్షన్ కమిషన్ గుడ్డి గుర్రంలా తయారైంది. ఆధారాలతో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. డీజీపీ, సీపీ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అనుకూలంగా మారారు. స్థానికేతర కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తిరుగుతున్నారని చెప్పినా పట్టించుకోలేదు. పారామౌంట్ కాలనీలో కాంగ్రెస్ ఎమ్మెల్యే టేబుల్స్ తీసేశారు. ఒక్క కాంగ్రెస్ నేతపైన అయినా దాడి జరిగిందా..? తప్పుడు ఐడీ కార్డులతో వస్తున్నారు చెక్ చేయమన్నా స్పందన లేదు. పోలింగ్ బూతుల్లో బీఆర్ఎస్ ఏజెంట్లను సైతం బెదిరించారు. బీఆర్ఎస్ నేతలపై అడుగడుగునా దాడులు జరిగాయి. బిర్యాని పొట్లాల్లో డబ్బులు పెట్టి ఇస్తున్నారని చెప్పినా పట్టించుకోలేదు. ఒక్కరి మీదైనా చర్యలు తీసుకొమ్మని సుదర్శన్ రెడ్డిని బతిమిలాడిన కూడా స్పందించలేదని దాసోజు శ్రవణ్ మండిపడ్డారు.

# జూబ్లీహిల్స్ ఓటర్లకు హృదయపూర్వక ధన్యవాదాలు



**హైదరాబాద్ :** గత నెలరోజులుగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు కోసం శక్తివంచన లేకుండా పనిచేసిన పార్టీ నేతలు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్లకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అధికార పార్టీ ఎన్ని దౌర్జన్యాలకు పాల్పడినా, భయభ్రాంతులకు గురిచేసినా, బయటకు వచ్చి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు అని కేటీఆర్ పేర్కొన్నారు.

## స్థానికులపైకి దూసుకెళ్లిన లారీ స్పాట్‌లోనే



**నెల్లూరు, నవంబర్ 11:** జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. (మంగళవారం) నగరంలోని ఎన్టీఆర్ నగర్ వద్ద జాతీయ రహదారిపై చేపల లోడ్‌తో వెళ్తున్న కంటైనర్ లారీ బీభత్సం సృష్టించింది. వేగంగా దూసుకొచ్చిన లారీ స్థానికులపై దూసుకెళ్లింది. అలాగే టాటా ఏస్ వాహనం, మూడు బైకులు ఢీ కొట్టిన లారీ ఆపై చెట్టును ఢీకొట్టి నిలిచిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కాగా... ప్రమాదం జరిగిన ప్రాంతంలో వాహనాలు చాలా నెమ్మదిగా నడపాల్సి ఉంటుంది. అక్కడ కొన్ని ఇండికేషన్స్ కూడా ఉంటాయి. అయితే ఇవేమీ పాటించుకోకుండా చెన్నై నుంచి కలకత్తా వైపు వెళ్తున్న ఓ లారీ అతి వేగంగా దూసుకొచ్చింది. రోడ్డు పక్కన చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న వారి పైకి వెళ్లింది. ఎప్పుడూ చాలా రద్దీగా ఉండే ప్రాంతంలో ఇలాంటి ఘటన చోటు చేసుకోవడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో ముగ్గురు చనిపోవడంతో పాటు పలువురు గాయపడటం పలువురిని తీవ్రంగా కలిచివేసింది. ప్రస్తుతం క్షతగాత్రులకు ఆస్పత్రుల్లో చికిత్స జరుగుతోంది. వారిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘోర రోడ్డు ప్రమాదం జిల్లా వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది.

## జగన్ హయాంలో విధ్వంస విధానాలతో పరిశ్రమలు వెనక్కి వెళ్లాయి



**ప్రకాశం, నవంబరు11 :** క్వాంటం కంప్యూటర్స్‌ని అమరావతికి తీసుకువచ్చామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడువ్యాఖ్యానించారు. క్వాంటం కంప్యూటర్స్ జనవరి లో ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. భావితరాల భవిష్యత్ కోసం తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో ఏపీ బ్రాండ్‌ని బిల్డ్ చేస్తామని పేర్కొన్నారు. ఇష్టపడి స్మార్ట్‌గా పనిచేస్తే ఏదైనా సాధ్యమవుతు ందని చెప్పుకొచ్చారు. భవిష్యత్‌లో ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో యువత భాగస్వాములు అవుతారని స్పష్టం చేశారు. (మంగళవారం) ప్రకాశం జిల్లాలోని లింగన్నపాలెంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. జగన్ హయాంలో విధ్వంస విధానాలతో పరిశ్రమలు వెనక్కి వెళ్లాయని ఆరోపించారు. వైసీపీ హయాంలో ప్రజా వేదిక కూల్చడంతో ప్రారంభమైన విధ్వంసం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిందని ఆక్షేపించారు.కనిగిరి కనకపట్నం అవుతుందని బ్రహ్మంగారు చెప్పారని గుర్తుచేశారు. కనిగిరి కనకపట్నం కావడానికి ఎంతోకాలం పట్టదని తెలిపారు. మెంథా తుఫానులో సమర్థవంతంగా పనిచేశామని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సమష్టిగా పనిచేశారని ప్రశంసించారు. మెంథా తుఫాను నేపథ్యంలో ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా చర్యలు చేపట్టామని నొక్కిచెప్పారు. చదువుకుంటున్న విద్యార్థులకు చదువులు పూర్తయ్యేలోపు స్థానికంగా ఉపాధి కల్పించే బాధ్యత తనదని ఉద్ఘాటించారు. 1987 ప్రాంతాల్లో అందరికీ ఉద్యోగాలు ఇస్తామని కొంతమంది రాజకీయ నేతలు చెప్పేవారని...కానీ తాను మాత్రం ఇంటికొక వ్యాపారవేత్తని తయారు చేస్తానని హామీ ఇచ్చి అమలు చేశానని తెలిపారు. తాను చేసిన పనులే సాక్ష్యాలుగా ఉన్నాయని స్పష్టం చేశారు. 25 ఏళ్ల క్రితం తాను అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తే హైదరాబాద్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని నొక్కిచెప్పారు. 17 నెలల నుంచి భిన్నమైన పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం ఏపీలో పని చేస్తోందని వెల్లడించారు. చాలా సుడిగుండాల నడుమ తాము పని చేస్తున్నామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.రెవెన్యూ సమస్యలు పరిష్కరించే బాధ్యత తనదని భరోసా కల్పిం చారు. ఇంటికో ఎంట్రప్రెన్యూర్ ఉండాలనేది తన లక్ష్యమని ఉద్ఘాటించారు.వ్యవస్థాపకుల రుణాలకు ప్రభుత్వా లు గ్యారెంటీ ఇస్తున్నాయని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 95 శాతానికి గ్యారెంటీ ఇస్తున్నాయని తెలిపారు. ఈ ఏడాది లక్ష మంది మహిళలను వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఏపీ అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నామని అన్నారు. ఒకప్పుడు ఏపీ అంటే పలువురు ఇష్టపడేవారు కాదని. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ అంటే భలేభలే అంటు న్నారని చెప్పుకొ చ్చారు.కేంద్ర ప్రభుత్వం తెచ్చే పాలసీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నామని స్పష్టం చేశారు. జపాన్, అమెరికా సరసన ఏపీ చేరబోతుందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తనను ఎవరూ మోసం చేయలేరని అన్నారు. వారసత్వంగా వచ్చిన సమ స్య రెవెన్యూని వెంటాడుతోందని తెలిపారు. ఈ సమస్యపైనే తాను శ్రద్ధ పెట్టానని. అవసరమైతే కొరడా తీసుకుంటానని హెచ్చరించారు. పెట్టుబడులు తెచ్చి 20 లక్షల మందికి ఉద్యోగా లు ఇస్తామని అన్నారు. ఏపీ వ్యాప్తంగా ఈవారం పెట్టుబ డులు రానున్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## త్వరలోనే ఏపీకి మరిన్ని పరిశ్రమలు



**అనంతపురం, నవంబర్ 11:** యువత భవిత కోసమే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సిరికల్చర్ కార్యాలయ ప్రాంగణంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌కు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం పయ్యావుల మాట్లాడుతూ.. ఈనెల 13, 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే వ్యాపార భాగస్వామ్య సదస్సుకు 51 దేశాల నుంచి వస్తున్నారని.. ఒప్పందాలు జరుగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన దుర్మార్గాలను అధిగమించి చంద్రబాబు నాయుడు బ్రాండ్ చూసి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. గూగుల్ సంస్థ అమెరికా తర్వాత ఏపీలో అతిపెద్ద పెట్టుబడి పెట్టిందని చెప్పుకొచ్చారు. కేవలం చంద్రబాబు బ్రాండ్‌తోనే ఇక్కడికి వచ్చినట్లు మంత్రి తెలిపారు.గతంలో మైక్రోసాఫ్ట్ తెస్తే యువతకు ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగాలు వచ్చాయని గుర్తుచేశారు. తాజాగా ఏఐ వచ్చాక గూగుల్ డేటా సెంటర్ వస్తోందన్నారు. గూగుల్‌తో పాటు ఏఐని వాడుకునే ఇతర పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తున్నాయని అన్నారు. ఇది మూడుతరాల వారిని అదుకుంటుందని తెలిపారు. జగన్ చెప్పినట్లు నాలుగు రేకులు వేసే షెడ్ కాదని వ్యాఖ్యలు చేశారు. విశాఖ ప్రపంచంలోనే పెద్ద డేటా సెంటర్ కాబోతోం దన్నారు.భవిష్యత్‌తరాలు ఎలా బాగుపడతాయని జగన్ ఆలోచిస్తే బాగుంటుందని హితవుపలికారు. హంద్రీనీవాలో అన్ని పంపులు పని చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. వీలైనన్ని ఎక్కువ నీరు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. రైతులు బాగుంటే.. పరిశ్రమలు వస్తే... రాష్ట్ర ఎకానమీ బాగుంటుందని అభిప్రాయపడ్డారు. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నామ న్నారు. విశాఖలో అద్భుతాలు జరగబోతున్నాయన్నారు. గతంలో కార్పోరేట్ సంస్థలు ఇక్కడికి వచ్చేందుకు భయపడ్డాయన్నారు. కానీ నేడు పెట్టుబడులు పెట్టండి... ఉద్యోగాలు ఇవ్వండని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ అడుగుతున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

## అన్ని జిల్లాల సమాన అభివృద్ధికి కృషి



**కాకినాడ, నవంబర్ 11:** జిల్లాలో మంత్రి నారాయణ పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా పలు పరిశ్రమల ఏర్పాటుకు మంత్రి శంకుస్థాపన చేశారు. కాకినాడ పోర్టులో ఎమ్ఏటీ మెరైన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ విస్తరణ,పెద్దాపురంలో సంతోషిమాత కారుగేటర్స్ పరిశ్రమ, తునిలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ల ఏర్పాటుకు శిలాఫలకాలు ఆవిష్కరించారు. అనంత రం మంత్రి నారాయణ మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకు రాలేదని. ఇక్కడ ఉన్న పారిశ్రామికవేత్తలు కూడా ఇతర రాష్ట్రాలకు తరలిపో యారని అన్నారు.పెట్టుబడిదారులు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సరిగా ఉందో లేదో ముందుగా చూసుకుంటా రని తెలిపారు. గత ఐదేళ్లలో ఏపీలో అరాచక పాలన ఉందని విదేశీ పెట్టుబ డిదారులు చెప్పారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాల కల్పన కోసం ముందుకెళ్తున్నామని అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కూడా పెట్టుబడుల కోసం విదేశాలకు వెళ్లి వచ్చారని తెలిపారు. రాష్ట్రంలో 10 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 7.5 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేలా పారిశ్రామిక వేత్తలతో ఒప్పందాలు జరుగను న్నాయన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు పరిశ్రమలు ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఈజ్ ఆఫ్ డూయింగ్ బదులు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో సీఎం ముందుకెళ్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలను సమానంగా అభివృద్ధి చేసేలా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. పరిశ్రమలకు అనుకూలంగా ఉండేలా పాల సీలు తీసుకొచ్చి సబ్సిడీలు కూడా ఇస్తున్నామన్నారు. కాకినాడ జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని.. కాకినాడ పోర్టు అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే కొండబాబు, ఎమ్మె ల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

## తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసులో సిట్ దూకుడు




**తిరుపతి, నవంబరు11:** తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసులో సిట్ దూకుడు పెంచింది. ఈ నేపథ్యంలో టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిని విచారణకు (మంగళవారం) పిలిచింది. సిట్ విచార ణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. కొన్ని గంటలుగా ధర్మారెడ్డిని సీబీఐ డీఐజీ విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈరోజు సాయంత్రం వరకు ధర్మారెడ్డిని విచారించనున్నారు సిట్ అధికారులు.(బుధవారం) కూడా ధర్మారెడ్డిని విచారించే అవకాశాలు ఉన్నాయి. అయితే, సిట్ విచారణ నుంచి బయటకు వెళ్లారు ధర్మారెడ్డి. ఈ నేపథ్యంలోనే మీడియాతో మాట్లాడటానికి ఆయన వచ్చారు. ఆ సమయంలో ధర్మారెడ్డికి శ్రీవారి లడ్డూ ఇచ్చేందుకు ప్రయత్నించారు జనసేన నేత కిరణ్ రాయల్. అయితే, కిరణ్ రాయల్ శ్రీవారి లడ్డూని ధర్మారెడ్డికి ఇచ్చే ప్రయత్నం చేయగా లడ్డూ తీసుకోకుండా అక్కడ నుంచి ఆయన వెళ్లినట్లు సమాచారం.సుబ్బా రెడ్డికి సీబీఐ అధికారుల నోటీసులుమరోవైపు.. కల్తీ నెయ్యి కేసులో విచారణకు హాజరు కావాలని టీటీడీ మాజీ చైర్మన్ సుబ్బా రెడ్డికి సీబీఐ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈనెల 13వ తేదీన లేకపోతే 15వ తేదీన హాజరవుతానని సమాధానం ఇచ్చారు సుబ్బారెడ్డి. తాను లక్నోకు వెళ్తున్నందున 15వ తేదీన విచారణకు హాజరవుతానని సుబ్బారెడ్డి సమాచారం ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.

## సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును స్థాపించాల్సిన సమయం ఆసన్నమైంది



**అమరావతి, నవంబరు11:** సనాతర ధర్మ పరిరక్షణపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సనాతర ధర్మ పరిరక్షణ కోసం ఓ ప్రత్యేక బోర్డు అవసరమని పవన్ కళ్యాణ్ సూచించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు డిప్యూటీ సీఎం. ప్రపంచవ్యాప్తంగా హిందూ సమాజానికి, తిరుమల తిరుపతి దేవస్థానం ఒక తీర్థయాత్ర కేంద్రం కంటే ఎక్కువ అని అభివర్ణించారు.తిరుపతి లడ్డూ కేవలం తీపి కాదని.. ఇది ఒక ఉమ్మడి భావోద్వేగమని ఉద్ఘాటించారు. తిరుపతి లడ్డూని అప్యాయంగా స్నేహితులు, కుటుంబ సభ్యులకు పంపిణీ చేస్తామని చెప్పుకొచ్చారు. తిరుపతి లడ్డూని ఇలా అందజేయడం వల్ల హిందువుల సమష్టి విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని ఉద్ఘాటించారు. ప్రతి సంవత్సరం దాదాపు 2.5 కోట్ల మంది భక్తులు తిరుమలను సందర్శిస్తారని నొక్కిచెప్పారు.సనాతన భావాలు, ఆచారాలు ఎగతాళి చేస్తే తనకు ఎంతో ఆవేదన కలిగిందని పేర్కొన్నారు. లౌకికతత్వం రెండు వైపులా ఉండాలని సూచించారు. హిందువుల విశ్వాసంపై రక్షణ, గౌరవంపై చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపారు.జనసేన నేత కిరణ్ రాయల్. అయితే, కిరణ్ రాయల్ శ్రీవారి లడ్డూని ధర్మారెడ్డికి ఇచ్చే ప్రయత్నం చేయగా లడ్డూ తీసుకోకుండా అక్కడ నుంచి ఆయన వెళ్లినట్లు సమాచారం.సుబ్బా రెడ్డికి సీబీఐ అధికారుల నోటీసులుమరోవైపు.. కల్తీ నెయ్యి కేసులో విచారణకు హాజరు కావాలని టీటీడీ మాజీ చైర్మన్ సుబ్బా రెడ్డికి సీబీఐ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈనెల 13వ తేదీన లేకపోతే 15వ తేదీన హాజరవుతానని సమాధానం ఇచ్చారు సుబ్బారెడ్డి. సనాతన ధర్మం అత్యంత పురాతనమైనదని ఉద్ఘాటించారు. నిరంతరం అభివృద్ధి చెందుతున్న నాగరికతలలో సనాతన ధర్మం ఒకటని అభివర్ణించారు. హిందువుల కోసం సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును స్థాపించాల్సిన సమయం ఆసన్నమైందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## గుంటూరు జిల్లాలో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ పర్యటన



**గుంటూరు జిల్లా, నవంబరు11 :** గుంటూరు జిల్లాలోని వెంగళాయపాలెంలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ మంగళవారం పర్యటించారు. నల్లపాడు లయోలా స్కూల్లో పైలాన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ , మంత్రి కందుల దుర్గేశ్, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, మహ్మద్ నజీర్, గల్లా మాధవి , మేయర్ కోవెలమూడి రవీంద్ర పాల్గొన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద వెంగళాయపాలెం చెరువు వద్ద రూ. 1.20కోట్లతో చేసిన అభివృద్ధి పనులని పరిశీలించారు శివరాజ్ సింగ్ చౌహన్.ఈ సందర్భంగా పైలన్‌ని ఆవిష్కరించిన అనంతరం మొక్కలు నాటారు కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహన్, పెమ్మసాని చంద్రశేఖర్. వెంగళాయపాలెం చెరువును శివరాజ్ సింగ్ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. పురాతన వెంగళాయపాలెం చెరువుని అత్యాదు నికంగా పునరుద్ధరించారని వ్యాఖ్యానించారు శివరాజ్ సింగ్ చౌహన్.వెంగళా యపాలెం చెరువు ద్వారా ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగా యని వివరించారు. వెంగళాయపాలెం చెరువు ద్వారా పశువులకు తాగ ునీరు లభిస్తుందని వెల్లడించారు. మత్స్య సంపద పెంచడానికి, బోటింగ్ సౌకర్యానికి ఈ చెరువుని ఉపయోగిం చవచ్చని వివరించారు. వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, ఓపెన్ థియేటర్ వంటివి ప్రజలకు ఆనందాన్ని, ఆరోగ్యాన్ని పంచుతాయని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ పేర్కొన్నారు.

## పద్మావతి అమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుపతి :** తిరుచానూరు పద్మావతీ అమ్మవారి వార్షిక కార్తిక బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం మంగళవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి ఉదయం 6.00 నుంచి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు.ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు.పరదాలు బహుకరణ.. హైదరాబాద్‌కు చెందిన స్వర్ణకుమార్ రెడ్డి ప్రతినిధులు అమ్మవారి ఆలయంలో మంగళవారం 7 పరదాలను, తిరుపతికి చెందిన మణి 3 పరదాలను డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, అర్చకులు బాబు స్వామికి దాతలు అందజేశారు. అమ్మవారి గర్భాలయంలో పరదాలను అలంకరించనున్నారు.

## అదే లక్ష్యంతో చంద్రబాబు, లోకేష్ ముందడుగు




**తిరుపతి, నవంబర్ 11:** నాలుగు దశాబ్దాల సుదీర్ఘ అనుభవంతో చంద్రబాబు రాష్ట్రాన్ని పారిశ్రామికీకరణ వైపు అడుగులు వేయిస్తు న్నారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ. అంతర్జాతీయంగా సీబీఎన్ అంటే ఒక బ్రాండ్ అని. ఆయన సీఎంగా ఉన్నారంటే పారిశ్రామికవేత్తలకు ఒక నమ్మకం, గౌరవమని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 16 నెలల్లోనే రూ.11.20 లక్షల కోట్ల పెట్టుబడులు రావడంతో 9.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయన్నారు. ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త లక్ష్యంతో చంద్రబాబు, లోకేష్ పని చేస్తున్నారని వెల్లడించారు.గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఉంటే నేడు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో పెట్టుబడిదారులను ఆకట్టుకుంటున్నామని తెలిపారు. ఏపీ ఇండస్ట్రియల్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎంఎస్ ఎంఈ పాలసీ, ఏపీ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్స్ పాలసీలతో పరిశ్రమల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం మార్గం సుగమం చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి వికేంద్రీకరణ, క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపై దృష్టిసారించిందని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో విశాఖపట్నం, తిరుపతి, అమరావతిలను మెగా సిటీలుగా అభివృద్ధి చేయడంతో పాటు, ఈ మెగా సిటీలను టూరిజం, ఐటీ సహా వివిధ పరిశ్రమలకు అనుకూలంగా ఉండేలా చేయనుం దన్నారు. రాయలసీమ ప్రాంతంలో ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్ , డ్రోన్ సిటీలతో పాటు ఆటోమొబైల్ కారిడార్లు, ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయనున్నామని అన్నారు. పారిశ్రామికవే త్తలను, పరిశ్రమలను రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి రమ్మంటుంటే, రాష్ట్రంలో మళ్ళీ జగన్ రాడు అనే గ్యారంటీ ఇవ్వమం టున్నారని మంత్రి తెలిపారు. అమర్ రాజా బ్యాటరీస్, కియా అనుబంధ సంస్థలు, జాకీ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, లులూ, బిఆర్‌షెట్టి గ్రూప్, ట్రైటాన్ ఎలక్ట్రానిక్స్, వంటి పరిశ్రమలతో పాటు ఫార్చ్యూన్ వంటి 500 కంపెనీలను కూడా జగన్ బలవంతంగా పక్క రాష్ట్రాలకు తరిమేశారని మ ండిపడ్డారు. మరలా జగన్ వస్తే రప్పా,రప్పా నరుకుతామని.. టెండర్లు రద్దు చేస్తామని.. విధ్వ ంసం చేస్తామంటూ పారిశ్రామిక వేత్తలను బెదిరిస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# శ్రేయాస్ అయ్యర్ ఆక్సిజన్ 50కి పడిపోయింది



ముంబై : ఇండియన్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో గాయపడ్డ విషయం తెలిసిందే. డైవింగ్ చేస్తూ క్యాచ్ అందుకోబోయిన అయ్యర్‌కు గాయమైంది. దీంతో అతని స్ప్లీన్ భాగంలో తీవ్ర స్థాయిలో రక్త స్రావం అయ్యింది. సిడ్నీ ఆస్పత్రిలో చికిత్స తర్వాత అతన్ని డిశ్చార్జ్ చేశారు. అతను కోలుకోవడానికి చాలా సమయం పడుతుందని భావిస్తున్నారు. అయితే దక్షిణాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్‌కు అతను దూరం అయ్యే అవకాశాలు ఉన్నాయి.అయ్యర్ మళ్లీ అంతర్జాతీయ క్రికెట్ ఆడేందుకు చాలా సమయం పడుతుందని ఓ నివేదిక ద్వారా తెలిసింది. ప్రమాదం జరిగిన తర్వాత శ్రేయాస్ తీవ్ర స్థాయిలో ఇబ్బందిపడ్డాడు. ఆ సమయంలో అతని ఆక్సిజన్ 50కి పడిపోయినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. అతను కనీసం పది నిమిషాలు కూడా నిలబడలేకపోయాడని చెప్పారు. అతను పూర్తిగా బ్లాకౌట్‌కు గురయ్యాడని, మళ్లీ సాధారణ స్థాయికి వచ్చేందుకు చాలా సమయం పట్టిందని ఒకరు వెల్లడించారు.ఆస్ట్రేలియా సిరీస్‌లో అయ్యర్ రెండు వన్డేల్లో 72 రన్స్ చేశాడు. అడిలైడ్ వన్డేలో రోహిత్ శర్మతో కలిసి సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. శ్రేయాస్ త్వరగా కోలుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. మిడిల్ ఆర్డర్‌లో కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్‌కు అతను అండగా ఉంటాడని భావిస్తున్నారు. ఈ ఏడాది ఆడిన 11 వన్డేల్లో అయ్యర్ 49 సగటుతో 496 రన్స్ చేశాడు.

# షమీ భవిష్యత్ దారెటో సీనియర్ పేసర్ ఫిట్‌నెస్‌పై సందేహాలు



న్యూఢిల్లీ : భారత సీనియర్ స్పీడ్‌స్టర్ మహమ్మద్ షమీ పునరాగమనంపై సందిగ్ధత కొనసాగుతూనే ఉన్నది. గాయం కారణంగా చాంపియన్స్ ట్రోఫీ తర్వాత తిరిగి జట్టులోకి రాలేకపోయిన షమీ ప్రస్తుతం దేశవాళీ క్రికెట్‌లో బెంగాల్ తరఫున రంజీల్లో ఆడుతున్నాడు. ఇప్పటి వరకు మూడు మ్యాచ్‌లు ఆడిన షమీ 15.53 సగటుతో 15 వికెట్లు పడగొట్టాడు. స్వదేశం వేదికగా త్వరలో దక్షిణాఫ్రికాతో మొదలయ్యే రెండు టెస్టుల సిరీస్‌కు ఎంపిక చేసిన జట్టులో షమీకి చోటు లభించలేదు. ఓవైపు తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకుంటూ 35 ఏండ్ల షమీ రంజీల్లో వికెట్ల వేట కొనసాగిస్తున్నా.జాతీయ సెలెక్టర్ల నమ్మకాన్ని మాత్రం చూరగొన లేకపోతున్నాడు. 2023 వన్డే ప్రపంచకప్ సందర్భంగా కాలి మడమ గాయానికి గురైన షమీ చాలా రోజుల పాటు జట్టుకు దూరమయ్యాడు. ఈ క్రమంలో వెస్టిండీస్‌లో జరిగిన టీ20 ప్రపంచకప్ టోర్నీలో కూడా ఆడలేకపోయాడు. మార్చిలో జరిగిన దుబాయ్‌లో జరిగిన చాంపియన్స్ ట్రోఫీ నాటికి అందుబాటులోకి వచ్చిన షమీ..ఎడారి నగరంలో పిచ్‌లపై అంతగా ప్రభావం చూపించలేకపోయాడు. 12 ఏండ్ల తర్వాత చాంపి యన్స్ ట్రోఫీని ముద్దాడిన టీమ్‌ఇండియాలో సభ్యుడిగా ఉన్న షమీకి మళ్లీ నిరాశే ఎదురైంది. ఈ సీనియర్ పేసర్ గైర్హాజరీలో ఓవైపు టెస్టుల్లో ఆకాశ్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ లాంటి యువ బౌలర్లు అవకాశాలను అందిపుచ్చుకున్నారు. ముఖ్యంగా ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు ముందు జరిగిన పరిణామాలు షమీ రీఎంట్రీ ఆలస్యానికి ప్రధాన కారణ ంగా కనిపిస్తున్నాయి. గాయం నుంచి కోలుకున్న తర్వాత మునుపటి తరహాలో వేగంగా బౌలింగ్ చేయలేకపోతున్న ఈ బెంగాల్ స్పీడ్‌స్టర్ మ్యాచ్ ఫిట్‌నెస్ విషయంలోనూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న రంజీ సీజన్‌లో బెంగాల్‌కు ఆడుతున్న షమీ వికెట్లు తీస్తున్నా. విరామం లేకుండా బౌలింగ్ వేయలేకపోతున్నాడు. నాలుగు ఓవర్లు వేసి బ్రేక్ తీసుకుంటున్న షమీకి ఫిట్‌నెస్ సమస్య ప్రతిబంధకంగా మారింది.ఇదిలా ఉంటే ఇంగ్లండ్‌తో ఐదు టెస్టులకు ముందు షమీని పరిశీలించాలనుకున్న బీసీసీఐ సెలెక్టర్లు ఇంగ్లండ్ లయన్స్‌తో సన్నాహక మ్యాచ్‌లు ఆడమన్నట్లు తెలిసింది. 'ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు ముందు సన్నాహక మ్యాచ్ ద్వారా షమీ స్థానంపై ఓ అంచనాకు రావాలనుకు న్నాం. ఇందుకోసం బీసీసీఐ సెలెక్షన్ కమిటీ సభ్యులతో పాటు బెంగళూ రులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వాళ్లు షమీని నిరంతరాయంగా సంప్రది ంచారు. కానీ అతని వైపు నుంచి ఎలాంటి స్పందన రాలేదు. అప్పటికే సిరీస్‌లో బుమ్రా పూర్తి స్థాయిలో ఆడలేడన్న విషయం తెలిసిన తర్వాత షమీ వైపు మొగ్గుచూపాలనుకున్నాం. కానీ నిరాశే ఎదురైంది. మ్యాచ్ ఫిట్‌నెస్ కోసం మరింత సమయం కావాలని షమీ తెలుపడంతో మిగతా బౌలర్ల వైపు దృష్టి సారించాం. షమీతో ఎలాంటి చర్చ జరుగలేదనేది అబద్ధం. టెస్టులకు అతని ఫిట్‌నెస్ సరిపోతుందా అన్న దానిపై స్పోర్ట్స్ సైన్స్ టీమ్‌తో పాటు మెడికల్ రిపోర్ట్‌లను పరిగణనలోకి తీసుకున్నాం. కఠినమైన అంతర్జాతీయ క్రికెట్‌కు అతని శరీరం సహకరిస్తుందా అనేది ఆలోచించాం' అని బోర్డు అధికారి ఒకరు పేర్కొన్నారు.

# 7 టెస్టులు, 4 జట్లు డబ్ల్యూటీసీలో టీమిండియా టాప్ ప్లేస్ తేలేది అప్పుడే



2025%-%2027 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌కు రాబోయే రెండు నెలలు కీలకంగా మారనుంది. ఫైనల్ రేసులో తమ స్థానాన్ని బలోపేతం చేసుకోవడానికి అనేక జట్లు తహతహలాడుతున్నాయ్. భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరిగే రెండు టెస్ట్‌ల సిరీస్.. అలాగే ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య జరిగే యాషెస్ సిరీస్ ఈ సైకిల్ దిశను పూర్తిగా మార్చనున్నాయి.అగ్రస్థానంలో ఆస్ట్రేలియా.ఇప్పటివరకు జరిగిన మూడు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించిన ఆస్ట్రేలియా 100 శాతం పాయింట్లు సంపాదించింది. ఇప్పటిదాకా ట్రావిస్ హెడ్(224 పరుగులు), మిచెల్ స్టార్క్(15 వికెట్లు) అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. నవంబర్ 21 నుంచి ప్రారంభమయ్యే యాషెస్ సిరీస్ ఇప్పుడు ఆస్ట్రేలియాకు అసలైన పరీక్ష. గత రెండు స్వదేశీ యాషెస్ సిరీస్‌లను 40తో గెలుచుకున్న కంగారూలు.. మళ్లీ అదే జోరు కొనసాగించాలని ఉవ్విళ్ళూరుతున్నారు. భారత్ దక్షిణాఫ్రికా తదుపరి సవాల్ఏడు మ్యాచ్‌ల్లో నాలుగు విజయాలతో 61.90 శాతం పాయింట్లతో.. డబ్ల్యూటీసీలో భారత్ మంచి ఆరంభాన్ని ఇచ్చింది. ఇక ఇండియా తరపున శుభ్‌మాన్ గిల్(946 పరుగులు), మహమ్మద్ సిరాజ్ (33 వికెట్లు) మెరిశారు. ఇప్పుడు భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరిగే సిరీస్ కీలకం కానుంది. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో జరిగే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ, శ్రీలంక, న్యూజిలాండ్ పర్యటనలు జరగనున్నాయి. ఇవి జట్టును ఫైనల్ చేర్చడంలో కీలక పాత్ర పోషిస్తాయి.కాగా, దక్షిణాఫ్రికా రెండు టెస్టుల్లో ఒకటి గెలించింది. ప్రస్తుతం 50 శాతం పాయింట్లను కలిగి ఉంది. టోనీ డి జోర్జీ(175 పరుగులు), సైమన్ హార్మర్ (13 వికెట్లు) టాప్ స్కోరర్లు. భారత్‌తో జరిగే రెండు టెస్టుల సిరీస్ వారికి పెద్ద అవకాశం అని చెప్పొచ్చు. ఇక సఫారీలు ఆ తర్వాత శ్రీలంకలో పర్యటిస్తారు.

# ఎవరిపైనా కుట్ర చేయడం లేదు డ్రెస్సింగ్ రూమ్‌లో అంతా ఓకే



టీ20ల్లో భారత జట్టు బెంచ్ బలం గట్టిగానే ఉన్నా ఆస్ట్రేలియా పర్యటనలో వారిని ఉపయోగించుకోలేదనేది వాస్తవం. వరుసగా విఫలమవుతున్నా సరే వైస్‌కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు, పేసర్ హర్షిత్ రానాకు ఎక్కువ అవకాశాలివ్వడం తీవ్ర దుమారం రేపింది. కోచ్ గౌతం గంభీర్ ఉద్దేశపూర్వకంగానే కొందరికి వంత పాడుతున్నారని, మ్యాచ్ విన్నర్లపై కుట్ర పన్నుతున్నారనే వార్తలు వైరలయ్యాయి. తనను లక్ష్యంగా చేసుకొని వ్యాపిస్తున్న ఈ విమర్శలపై కోచ్ గౌతీ స్పందించాడు. ఆస్ట్రేలియా పర్యటన ముగియడంతో నోరు విప్పిన అతడు.. తాను ఎవరిపైనా కుట్ర పన్నడం లేదని పేర్కొన్నాడు.రాహుల్ ద్రవిడ్ వారసుడిగా భారత కోచ్ పదవికి ఎంపికైన గౌతం గంభీర్ మొదటి నుంచి తన నిర్ణయాలతో వార్తల్లో నిలుస్తున్నాడు. ఆస్ట్రేలియా పర్యటలో తుది జట్టు ఎంపికలో కొందరిపై వివక్ష చూపాడని పలువురు అతడిని దుయ్యబట్టారు. అయితే.. తానేమీ ఉద్దేశపూర్వకంగా కొందరు ఆటగాళ్లను బెంచ్ మీద కూర్చోబెట్టడం లేదని చెబుతున్నాడు గంభీర్. 'స్క్వాడ్‌లో ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఉండడం శుభపరిణామం. కానీ, కొందరు లేనిపోనివి అంటగడుతుంటారు. అవేమీ నేను పట్టించుకోను. సహాయక సిబ్బంది గొప్పగా పని చేస్తున్నారు. డ్రెస్సింగ్ రూమ్‌లో వాతావరణం స్నేహపూర్వకంగా, పారదర్శకంగా ఉంది. నేను ఎప్పుడూ ఇలాంటి డ్రెస్సింగ్ రూమ్‌నే కోరుకుంటా' అని గంభీర్ వెల్లడించాడు.

# ఐదేళ్ల ముందుగానే టార్గెట్ రీచ్ అయిన ఇండియా



భారతదేశంలో బొగ్గు ఉత్పత్తిని నెమ్మదించింది. దీనికి ప్రధానంగా దేశంలో అపారమైన బొగ్గు నిల్వలు, విద్యుత్ డిమాండ్ తగ్గడం కారణం. ఈ మార్పుకు అనుకూలమైన వాతావరణం, గ్రీన్ ఎనర్జీ పెరుగుతున్న ఆధిపత్యం కారణమని చెప్పవచ్చు, ఇది దేశం క్లీన్ ఎనర్జీకి మారడానికి ఒక ముఖ్యమైన సంకేతం.20.5 లక్షల టన్నుల బొగ్గు.ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం.. ప్రస్తుతం సుమారు 100 మిలియన్ టన్నుల (100 మిలియన్ టన్నుల) బొగ్గు భూగర్భంలో ఉంది. ఇంకా దేశంలోని థర్మల్ పవర్ ప్లాంట్లు 21 రోజులకు పైగా బొగ్గు నిల్వలను కలిగి ఉన్నాయి. ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి కోసం రోజుకు సుమారు 2.05 మిలియన్ టన్నుల బొగ్గును వినియోగిస్తున్నారు. ఈ సంవత్సరం గరిష్ట విద్యుత్ డిమాండ్ అంచనా కంటే తక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు. పునరుత్పాదక వనరుల నుండి విద్యుత్ ఉత్పత్తి పెరగడం, దీర్ఘకాలిక రుతుపవనాలు దీనికి ప్రధాన కారణం. వర్షపాతం ఉష్ణోగ్రతలను చల్లబరిచింది, థర్మల్ పవర్ అవసరాన్ని తగ్గించింది.
విద్యుత్ డిమాండ్ అంచనా కంటే తక్కువగా ఉంది2025 లో కేంద్ర విద్యుత్ అథారిటీ గరిష్ట విద్యుత్ డిమాండ్ 277 గిగావాట్ల గా ఉంటుందని అంచనా వేసిన వాస్తవం నుండి ఈ మార్పు పరిమాణం స్పష్టంగా తెలుస్తుంది. అయితే వాస్తవ డిమాండ్ 240, 245 %+ఔ% మధ్య పడిపోయింది, ఇది ఊహించిన దానికంటే చాలా తక్కువ. ఇది దేశ ఇంధన ప్రకృతి దృశ్యంలో వేగవంతమైన మార్పును ప్రదర్శిస్తుంది. ఇంకా విద్యుత్ ఉత్పత్తి కోసం దిగుమతి చేసుకున్న సహజ వాయువు వాడకాన్ని దశలవారీగా తగ్గించాలని కూడా ప్రభుత్వం ప్రణాళిక వేసింది. ఈ చర్య దేశం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది, కాలుష్యాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.5 ఏళ్ల ముందే.బొగ్గు ఆధారపడటాన్ని తగ్గించడం భారతదేశ గ్రీన్ ఎనర్జీ విప్లవంతో నేరుగా ముడిపడి ఉంది. దేశం తన ఇంధన ప్రయాణంలో ఒక చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. జూలైలో భారతదేశం శిలాజేతర ఇంధన వనరుల నుండి మొత్తం స్థాపిత విద్యుత్ సామర్థ్యంలో 50 శాతాన్ని సాధించింది. పారిస్ ఒప్పందం ప్రకారం నిర్దేశించిన గడువు కంటే ఐదు సంవత్సరాల ముందుగానే ఈ లక్ష్యాన్ని సాధించారు. గత దశాబ్దంలో భారతదేశ పునరుత్పాదక ఇంధన సామర్థ్యం విస్ఫోటనం చెందింది, ఐదు రెట్లు ఎక్కువ పెరిగింది. ఇది 2014లో 35 గిగావాట్ల నుండి అక్టోబర్ 2025 నాటికి 197 గిగావాట్లకు (పెద్ద జల ప్రాజెక్టులను మినహాయించి) పెరిగింది.2025-26 ఆర్థిక సంవత్సరం ప్రారంభం నాటికి 169.40 పునరుత్పాదక ప్రాజెక్టులు జరుగుతున్నాయి. 65.06 కోసం టెండర్లు ఇప్పటికే జారీ చేయబడ్డాయి. నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ () ప్రకారం భవిష్యత్ వృద్ధి అనేక కొత్త చొరవల నుండి వస్తుంది. వీటిలో రాజస్థాన్, గుజరాత్, కర్ణాటకలలో పెద్ద హైబ్రిడ్, %ఽజ% (రౌండ్-ది-క్లాక్) విద్యుత్ ప్రాజెక్టులు, ఆఫ్‌షోర్ విండ్, పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టులు ఉన్నాయి. అదనంగా సూర్యఘర్, వంటి పథకాలు గ్రామాల్లో సౌరశక్తిని ప్రోత్సహిస్తున్నాయి. పారిశ్రామిక రంగాన్ని కాలుష్య రహితంగా మార్చడంలో గ్రీన్ హైడ్రోజన్ మిషన్ కూడా కీలక పాత్ర పోషిస్తుంది.

# 9 క్యారెట్ల బంగారంలో వెండి, రాగి కలుపుతారని




బంగారం ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. ఇప్పుడు సామాన్యులకు అందుబాటులో లేవు. 24-క్యారెట్, 22-క్యారెట్ బంగారు ఆభరణాల అధిక ధర చాలా మందికి రోజువారీ ఉపయోగం కోసం అందుబాటులో లేకుండా పోయింది. ఈ పరిస్థితిలో 9-క్యారెట్ బంగారం సరసమైన, ఆకర్షణీయమైన ఎంపికగా అభివృద్ధి చెందుతోంది. ప్రభుత్వం ఇటీవల 9-క్యారెట్ బంగారం, హాల్‌మార్కింగ్‌ను ఆమోదించింది. ఇది అధికారికంగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (హాల్‌మార్కింగ్ వ్యవస్థలో భాగంగా చేస్తుంది. కాబట్టి 9-క్యారెట్ బంగారం అంటే ఏమిటి? దానిలో ఎంత శాతం స్వచ్ఛమైన బంగారం ఉంటుంది? ప్రభుత్వం హాల్‌మార్కింగ్‌కు ఆమోదం ఇవ్వడం ఆభరణాల మార్కెట్‌ను ఎలా ప్రభావితం చేస్తుందో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..9 క్యారెట్ల బంగారంలో 37.5 శాతం బంగారం మాత్రమే ఉంటుంది. మిగిలిన 62.5 శాతం వెండి, రాగి వంటి లోహాలతో తయారు చేస్తారు. ఇది దానిని బలంగా, మన్నికగా చేస్తుంది. దీని నగలు తేలికైనవి కాబట్టి ఇది రోజువారీ ధరించడానికి సురక్షితం. 22 క్యారెట్ల బంగారు నగలు ఖరీదైనవిగా అనిపించవచ్చు, కానీ 9 క్యారెట్ల బంగారు నగలు సరసమైనవి. యువతరం, ట్రెండీ ఆభరణాలను ఇష్టపడే వారు ఇప్పుడు దీనిని తమ ఫ్యాషన్ శైలిలో చేర్చుకుంటున్నారు. ఆభరణాలలో బంగారం స్వచ్ఛత, నాణ్యతను ధృవీకరించడం హాల్‌మార్కింగ్ ఉద్దేశ్యం. %దీ×ూ% కింద నిర్వహించబడే హాల్‌మార్కింగ్ వ్యవస్థ, వినియోగదారులకు వారి ఆభరణాలలో బంగారం ప్రమాణాలకు అనుగుణంగా ఉందని హామీ ఇస్తుంది. హాల్‌మార్కింగ్ ప్రతి వస్తువుకు %దీ×ూ% లోగో, బంగారు స్వచ్ఛత గ్రేడ్ (ఉదా., 375), ప్రత్యేకమైన 6-అంకెల కోడ్‌ను అందిస్తుంది. ఇది వినియోగదారులను కల్తీ నుండి రక్షించడంలో సహాయపడుతుంది. కొనుగోలులో పారదర్శకతను అందిస్తుంది.ప్రభుత్వం హాల్‌మార్కింగ్‌కు ఆమోదం తెలపడం వల్ల 9 క్యారెట్ల బంగారం విశ్వసనీయత పెరిగింది. ముఖ్యంగా మొదటిసారి బంగారం కొనుగోలు చేసేవారు లేదా రోజువారీ దుస్తులు ధరించడానికి తేలికైన, ఫ్యాషన్ ఆభరణాలను కోరుకునేవారు దీన్ని ఎక్కువగా కొనుగోలు చేస్తుంటారు. ఇది ఎగుమతి మార్కెట్‌లో భారతీయ ఆభరణాలను పోటీతత్వంతో కూడుకున్నదిగా చేస్తుంది. బంగారం ధరల పెరుగుదల కారణంగా, యువతరం తేలికైన, ఆధునిక ఆభరణాలను ఎంచుకుంటున్నారు. చిన్న, తేలికైన నెక్లెస్‌లు, పెండెంట్‌లు, బ్రాస్‌లెట్‌లు, చెవిపోగులలో 9 క్యారెట్ల బంగారం వాడకం వేగంగా పెరుగుతోంది. ఖరీదైనది అయినప్పటికీ ఈ ఆభరణాలు బడ్జెట్‌కు అనుకూలమైనవి, రోజువారీ దుస్తులకు సురక్షితమైనవిగా పరిగణించబడతాయి.

# లాభాలతో ప్రారంభమై నష్టాల్లోకి



సోమవారం ఓ మోస్తారు లాభాలను ఆర్జించిన దేశీయ సూచీలు మంగళవారం కూడా అదే జోష్‌తో ప్రారంభమయ్యాయి. అయితే కాసేపటికే ఆరంభ లాభాలు ఆవిరై సూచీలు నష్టాల బాట పట్టాయి. వివిధ కంపెనీలు ప్రకటిస్తున్న త్రైమాసిక ఫలితాలు నిరాశజనకంగా ఉండడం, భవిష్యత్తు టార్గెట్‌ను కూడా తగ్గించడం వల్ల మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాల వల్ల కూడా ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో కదలాడుతున్నాయి.గత సెషన్ ముగింపు (83, 535)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం 150 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత నష్టాల్లోకి జారిపోయింది. ప్రస్తుతం ఉదయం 10:25 గంటల సమయంలో సెన్సెక్స్ 275 పాయింట్ల నష్టంతో 83, 259 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 83 పాయింట్ల నష్టంతో 25, 491 వద్ద కొనసాగుతోందిసెన్సెక్స్‌లో వోడాఫోన్ ఐడియా, పెర్సిస్టెంట్, అంబార్ ఎంటర్‌ప్రైజెస్, సోలార్ ఇండస్ట్రీస్, భారత్ డైనమిక్స్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సెర్వ్, బ్రిటానియా, హడ్కో, ఏబీ క్యాపిటల్ మొదలైన షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 150 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 240 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.70గా ఉంది.

# నెఫ్రోకేర్ ఐపీవోకి గ్రీన్‌సిగ్నల్




రాష్ట్రానికి చెందిన ప్రముఖ డయాలసిస్ సేవల సంస్థ నెఫ్రోకేర్ హెల్త్ సర్వీసెస్ ఐపీవోకి మార్కెట్ నియంత్రణ మండలి సెబీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. తాజా ఈక్విటీ షేర్లను జారీచేయడంతో రూ.353.4 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో ప్రమోటర్లు, వాటాదారులకు సంబంధించి మరో 1.2 కోట్ల షేర్లను బహిరంగ మార్కెట్లో విక్రయించనున్నది. షేర్లు హోల్డర్లలో భాగంగా ఇండియా ప్రైవేట్ ఈక్విటీ లిమిటెడ్, ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్, 360 వన్ స్పెషల్ ఆపర్చ్యూనిటీ ఫండ్-సిరీస్ 9, 360 వన్ స్పెషల్ ఆపర్చ్యూనిటీ ఫండ్-సిరీస్ 11 కంపెనీలకు చెందిన షేర్లను విక్రయించనున్నారు.ఐపీవో ద్వారా సేకరించిన నిధుల్లో రూ.129.1 కోట్లను నూతన డయాలసిస్ క్లీనిక్స్‌ను నెలకొల్పడానికి, మరో రూ.136 కోట్లను రుణాలను తిరిగి చెల్లించడానికి వినియోగించనున్నట్టు ప్రకటించింది. 2009లో ప్రారంభమైన సంస్థ తన డయాలసిస్ సెంటర్లను 500కి విస్తరించింది. దీంతోపాటు కమర్షియల్ రెన్యూబుల్ ఎలక్ట్రిసిటీ ప్రొవైడర్ క్లీన్ మ్యాక్స్ ఎన్విరో ఎనర్జీ సొల్యూషన్స్ ఐపీవోకి కూడా అనుమతినిచ్చింది. ఈ రెండు సంస్థలు కలిసి రూ.5,553 కోట్ల వరకు నిధులు సమీరించనున్నాయి. దీంట్లో క్లీన్ మ్యాక్స్ రూ.5,200 కోట్ల నిధులు సమీకరించనున్నది.


# ఒకప్పుడు నీళ్లు తాగి బతికింది ఇప్పుడు ఇండస్ట్రీలో తోప్



ప్రస్తుతం ఇండస్ట్రీలో ఆమె సెన్సేషన్. బుల్లితెరపై పలు సీరియల్స్ ద్వారా కెరీర్ స్టార్ట్ చేసిన ఆమె ఇప్పుడు వెండితెరపై తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. 2002లో కిట్టీ పార్టీ అనే టెలివిజన్ ధారావాహికలో ఒక చిన్న పాత్రతో అరంగేట్రం చేసింది. ఆ తర్వాత పలు సహాయక పాత్రలలో కనిపించింది.ప్రస్తుతం ఇండస్ట్రీలో ఆమె సెన్సేషన్. బుల్లితెరపై పలు సీరియల్స్ ద్వారా కెరీర్ స్టార్ట్ చేసిన ఆమె ఇప్పుడు వెండితెరపై తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. 2002లో కిట్టీ పార్టీ అనే టెలివిజన్ ధారావాహికలో ఒక చిన్న పాత్రతో అరంగేట్రం చేసింది. ఆ తర్వాత పలు సహాయక పాత్రలలో కనిపించింది.ప్రస్తుతం ఇండస్ట్రీలో ఆమె సెన్సేషన్. బుల్లితెరపై పలు సీరియల్స్ ద్వారా కెరీర్ స్టార్ట్ చేసిన ఆమె ఇప్పుడు వెండితెరపై తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. 2002లో కిట్టీ పార్టీ అనే టెలివిజన్ ధారావాహికలో ఒక చిన్న పాత్రతో అరంగేట్రం చేసింది. ఆ తర్వాత పలు సహాయక పాత్రలలో కనిపించింది. చివరకు నిర్మాత ఏక్తా కపూర్ తెరకెక్కించిన ఓ సినిమాలో ప్రధాన పాత్రలో నటించింది. తక్కువ సమయంలోనే హిందీలో పలు స్టార్స్ సరసన నటించే ఛాన్స్ కొట్టేసింది. కార్తీక్ ఆర్యన్ సరసన 'ప్యార్ కా పంచనామా' చిత్రంలో నటించి ప్రశంసలు అందుకుంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది. చివరకు నిర్మాత ఏక్తా కపూర్ తెరకెక్కించిన ఓ సినిమాలో ప్రధాన పాత్రలో నటించింది. తక్కువ సమయంలోనే హిందీలో పలు స్టార్స్ సరసన నటించే ఛాన్స్ కొట్టేసింది. కార్తీక్ ఆర్యన్ సరసన 'ప్యార్ కా పంచనామా' చిత్రంలో నటించి ప్రశంసలు అందుకుంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది.ఆ తర్వాత ఆమె నటించిన చిత్రాలన్నీ రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఆమె నటించిన డ్రీమ్ గర్ల్ మూవీ రూ.200 కోట్లు వసూలు చేసి 2019 లో అత్యధిక వసూళ్లు సాధించిన హిందీ చిత్రాలలో ఒకటిగా నిలిచింది. ఆమె మరెవరో కాదు.. బీటౌన్ బ్యూటీ నుష్రత్ భరుచా.ఆ తర్వాత ఆమె నటించిన చిత్రాలన్నీ రూ. 100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఆమె నటించిన డ్రీమ్ గర్ల్ మూవీ రూ.200 కోట్లు వసూలు చేసి 2019 లో అత్యధిక వసూళ్లు సాధించిన హిందీ చిత్రాలలో ఒకటిగా నిలిచింది. ఆమె మరెవరో కాదు.. బీటౌన్ బ్యూటీ నుష్రత్ భరుచా.ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన కుటుంబంలో తానే ఏకైక సంపాదకురాలిని అని, తన కళాశాల రోజుల్లో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నట్లు తెలిపింది. రోజుకు కేవలం 8 రూపాయలు ఖర్చు చేసి, నీళ్లు తాగుతూ బతికానని చెప్పుకొచ్చింది. "కెరీర్ తొలినాళ్లల్లో ఒక నెలలో ఎంత ఖర్చు చేయాలో అని ముందే నిర్ణయించుకున్నాను. నా ముఖ్యమైన అవసరాల తర్వాత మరోసారి కొనుగోలు చేయడం లేదా పొదుపు చేయడం చేశాను అని చెప్పుకొచ్చింది.ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన కుటుంబంలో తానే ఏకైక సంపాదకురాలిని అని, తన కళాశాల రోజుల్లో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నట్లు తెలిపింది. రోజుకు కేవలం 8 రూపాయలు ఖర్చు చేసి, నీళ్లు తాగుతూ బతికానని చెప్పుకొచ్చింది. "కెరీర్ తొలినాళ్లల్లో ఒక నెలలో ఎంత ఖర్చు చేయాలో అని ముందే నిర్ణయించుకున్నాను. నా ముఖ్యమైన అవసరాల తర్వాత మరోసారి కొనుగోలు చేయడం లేదా పొదుపు చేయడం చేశాను అని చెప్పుకొచ్చింది.నా తండ్రి వ్యాపారంలో మోసపోయిన తర్వాత నా ప్రపంచాన్ని మార్చుకున్నాను. ఆ సమయంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు చూశాము. డబ్బు ఖర్చు చేయడంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నాను. కాలేజీ రోజుల్లో 5 సంవత్సరాలలో కేవలం 100 మాత్రమే ఖర్చు చేశాను. రోజుకు రూ.8 ప్రయాణం కోసమే ఖర్చు చేశాను. కాలేజీలో ఉచిత నీళ్లు.. నాకు ఆకలిగా ఉన్నప్పుడు నీళ్లే తాగేదాన్ని" అంటూ చెప్పుకొచ్చింది. నా తండ్రి వ్యాపారంలో మోసపోయిన తర్వాత నా ప్రపంచాన్ని మార్చుకున్నాను. ఆ సమయంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు చూశాము. డబ్బు ఖర్చు చేయడంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నాను. కాలేజీ రోజుల్లో 5 సంవత్సరాలలో కేవలం 100 మాత్రమే ఖర్చు చేశాను. రోజుకు రూ.8 ప్రయాణం కోసమే ఖర్చు చేశాను. కాలేజీలో ఉచిత నీళ్లు.. నాకు ఆకలిగా ఉన్నప్పుడు నీళ్లే తాగేదాన్ని" అంటూ చెప్పుకొచ్చింది.


# సంచారి .. సంచారి.. సాహసమే తన దారి..
## శృతిహాసన్ అదరగొట్టేసింది

దర్శకధీరుడు రాజమౌళి ప్రమోషన్స్ లో దిగనంతవరకే.. ఒక్కసారి అడుగుపెట్టాడా ఎక్కడ చూసినా ఆయన సినిమా గురించే మాట్లాడుకోనేలా చేస్తాడు. ఇక రెండేళ్లుగా 29 నుంచి ఒక్క అప్డేట్ అయినా ఇవ్వండి అని ఫ్యాన్స్ ఎంత బతిమాలినా జక్కన్న కరగలేదు. ఇప్పుడు సమయం వచ్చింది. ఇక ఒకరు అడగాల్సిన పని లేదు. ఒకదాని తరువాత ఒకటి అప్డేట్స్ తో ఉక్కిరి బిక్కిరి అడగకుండా చేసేస్తున్నాడు.సూపర్ స్టార్ మహేష్ బాబు – రాజమౌళి కాంబోలో 9 తెరకెక్కుతున్న విషయం తెల్సిందే. ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తుండగా.. పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ గా నటిస్తున్నాడు. ఇప్పటికే పృథ్వీరాజ్ కుంభా అనే పాత్రలో నటిస్తున్నట్లు పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఇక ఎప్పుడెప్పుడు ఈ గ్లోబ్ ట్రాటర్ టైటిల్ వస్తుందా.. ? ఆ ఈవెంట్ ఎప్పుడు జరుగుతుందా.. ? అని వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు ప్రేక్షకులు. ఎట్టకేలకు నవంబర్ 15 న రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్ జరుగుతుంది. ఈ ఈవెంట్ లోనే టైటిల్ తో పాటు మహేష్ బాబు లుక్ ను కూడా రిలీజ్ చేయనున్నారు.ఇక ఈ ఈవెంట్ డేట్ వచ్చేలోపే జక్కన్న హైప్ తో అభిమానులను చంపేస్తున్నాడు. ఇప్పటికే కుంభా పోస్టర్ తో రచ్చ చేసిన జక్కన్న తాజాగా గ్లోబ్ ట్రాటర్ థీమ్ సాంగ్ ను రిలీజ్ చేశాడు. కీరవాణి సంగీతం అందించిన ఈ ఆడియో సాంగ్ ను హీరోయిన్ శృతి హాసన్





ఆలపించడం మరింత విశేషంగా మారింది. గ్లోబ్ ట్రాటర్ అంటే ఏంటి..? సినిమాలో మహేష్ క్యారెక్టర్ ఏంటి అనేది లిరిక్స్ లో స్పష్టంగా తెలుస్తోంది. కాలాన్నే శాసిస్తూ ప్రతిరోజు పరుగేలే.. వేగాన్నే శ్వాసిస్తూ పెనుగాలే తిరిగేలే.. ఖండాలే దాటేస్తూ ఖగరాజై వాలే.. హీరో ఒక సంచారి అని చెప్పుకొచ్చారు. అసలు ఈ సాంగ్ కు శృతి హాసన్ వాయిస్ మాత్రం నెక్స్ట్ లెవెల్ అయితే .. కీరవాణి మ్యూజిక్ తో అదరగొట్టేశాడు అని చెప్పొచ్చు. ప్రస్తుతం ఈ సాంగ్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది.

# తప్పుకున్న సురేశ్ బాబు
## 'ఈన్ ఈ రిపీట్' మరింత ఆలస్యం



ఈ నగరానికి ఏమైంది' కల్ట్ మూవీ అని కొందరు చెబుతున్నారు కానీ ఆ సినిమా ఫస్ట్ టైమ్ రిలీజ్ అయినప్పుడు ప్రతికూల ఫలితం లభించింది. అయితే నిదానంగా మూవీపై క్రేజ్ పెరిగింది. ఇక రీ–రిలీజ్ సమయానికి ఇది నిజంగానే కల్ట్ మూవీగా మారిపోయింది. మంచి ఓపెనింగ్స్ లభించాయి. ఈ స్థాయి ఓపెనింగ్స్ ఫస్ట్ టైమ్ రిలీజ్ కు వచ్చి ఉంటే ఎంతో బాగుండేదని దర్శకుడు తరుణ్ భాస్కర్ వాపోతుండేవాడు.'పెళ్ళిచూపులు' తర్వాత తరుణ్ భాస్కర్ తెరకెక్కించిన 'ఈ నగరానికి ఏమైంది?' మేకింగ్ పరంగా డిఫరెంట్ మూవీ. యూత్ ను రిప్రజెంట్ చేసే పాత్రలను తరుణ్ భాస్కర్ బాగా డిజైన్ చేశాడు. ఊహకందని విధంగా రీ–రిలీజ్ లో వచ్చిన క్రేజ్ ను దృష్టిలో పెట్టుకుని 'ఈఎన్ఈ రిపీట్ ' పేరుతో 'ఈ నగరానికి ఏమైంది'కి సీక్వెల్ చేయాలని మేకర్స్ భావించారు. మొదటి చిత్రంలో నటించిన విశ్వక్ సేన్ (సాయి సుశాంత్ రెడ్డి, అభినవ్ గోమటం, వెంకటేశ్ కాకుమాను మరోసారి మ్యాడ్ నెస్ ను క్రియేట్ చేయబోతున్నారంటూ ఈ యేడాది జూన్ 29న ఓ ప్రకటన ఇచ్చారు. ఈ సినిమాను ఎస్ ఒరిజినల్స్, సురేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై డి. సురేశ్ బాబు, సృజన్ యరబోలు, సందీప్ నాగిరెడ్డి నిర్మిస్తున్నారని తెలిపారు.

# ఎంగేజ్మెంట్‌లో నెక్లెస్ ధరించడంపై ట్రోల్స్





టాలీవుడ్ యంగ్ హీరో అల్లు శిరీష్ త్వరలోనే పెళ్లి పీటలెక్కనున్న సంగతి తెలిసిందే. కొన్నాళ్లుగా నయనిక అనే అమ్మాయితో ప్రేమలో ఉన్న శిరీష్.. ఇటీవలే పెద్దల సమక్షంలో నిశ్చితార్థం చేసుకున్నారు. ఇరు కుటుంబాలు, సన్నిహితులు, బంధువుల సమక్షంలో ఇద్దరి ఎంగేజ్మెంట్ వేడుక గ్రాండ్ గా జరిగింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ దంపతులు, వరుణ్ తేజ్ దంపతులు, మెగాస్టార్ చిరంజీవి, నాగబాబు, నితిన్, సాయి ధరమ్ తేజ్ వంటి స్టార్స్ అందరూ అల్లు శిరీష్ నిశ్చితార్థ వేడుకలో సందడి చేశారు. ఇందుకు సంబంధించిన ఫోటోస్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇక్కడి వరకు బాగానే ఉంది.. కానీ నిశ్చితార్థంలో శిరీష్ లుక్ పై అందరి దృష్టి పడింది. అందుకు కారణం ఈ వేడుకలో అతడు నెక్లెస్ ధరించడమే.హీరోయిన్.. క్రేజ్ మాములు గా ఉండదు..నిశ్చితార్థ వేడుకలో అల్లు శిరీష్ నెక్లెస్ ధరించి కనిపించారు. దీంతో అతడి లుక్స్ పై సోషల్ మీడియాలో భారీగానే ట్రెల్స్ జరిగాయి. అబ్బాయిలు నెక్లెస్ ధరించడం ఏంటని కొందరు విమర్శలు గుప్పించారు. ఇక మరికొందరు మాత్రం శిరీష్ ఫోటోలతో మీమ్స్, ట్రోల్స్ చేస్తూ నెట్టింట పెద్ద చర్చే చేశారు. అయితే తాజాగా తనపై వచ్చిన మీమ్స్, ట్రోల్స్ పై గట్టిగానే రియాక్ట్ అయ్యారు శిరీష్. చారిత్రక ఆధారాలను చూపిస్తూ తనదైన శైలిలో విమర్శలకు చెక్ పెట్టారు.తన ట్విట్టర్ ఖాతాలో శిరీష్ స్పందిస్తూ.. "మన తెలుగు మీమ్స్ చాలా సరదాగా ఉన్నాయి. చోకర్లను మన భారతీయ మహారాజులు, మొఘలులు కూడా ధరించారు. పూర్వకాలంలో రాజులు అందరూ చోకర్లు పెట్టుకునేవారు" అంటూ అప్పట్లో రాజులు ధరించిన నెక్లెస్ ఫోటోలనూ షేర్ చేశారు. అలాగే " నెక్లెస్ కే ఇలా అయిపోతే.. పెళ్లికి వడ్డాణం పెట్టుకుంటే ఏమైపోతారో" అంటూ మరోసారి ఫన్నీ మీమ్ షేర్ చేశారు. ప్రస్తుతం శిరీష్ చేసిన పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది.

# కుర్ర హీరోయిన్స్‌కు గట్టి పోటీ ఇస్తున్న ప్రియమణి

8 ఏళ్ల వయసులోనే నటిగా సినీప్రయాణాన్ని స్టార్ట్ చేసింది. 2003లో ఎవరే అతగాడు సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 2007లో తమిళ చిత్రం పరుత్తివీరన్‌లో ఉత్తమ నటిగా జాతీయ అవార్డును గెలుచుకుంది. ఇక మణిరత్నం దర్శకత్వం వహించిన రావణ్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది.18 ఏళ్ల వయసులోనే నటిగా సినీప్రయాణాన్ని స్టార్ట్ చేసింది. 2003లో ఎవరే అతగాడు సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 2007లో తమిళ చిత్రం పరుత్తివీరన్‌లో ఉత్తమ నటిగా జాతీయ అవార్డును గెలుచుకుంది. ఇక మణిరత్నం దర్శకత్వం వహించిన రావణ్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. కానీ ఈ సినిమా అంతగా విజయం సాధించలేదు. 18 ఏళ్ల వయసులోనే నటిగా సినీప్రయాణాన్ని స్టార్ట్ చేసింది. 2003లో ఎవరే అతగాడు సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 2007లో తమిళ చిత్రం పరుత్తివీరన్‌లో ఉత్తమ నటిగా జాతీయ అవార్డును గెలుచుకుంది. ఇక మణిరత్నం దర్శకత్వం వహించిన రావణ్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. కానీ ఈ సినిమా అంతగా విజయం సాధించలేదు.అయితే కొన్నాళ్లు తెలుగులో బిజీ హీరోయిన్ గా మారిన ప్రియమణి 2013లో వచ్చిన చెన్నై ఎక్స్ ప్రెస్ చిత్రంలో కనిపించింది. ఇందులో షారుఖ్ ఖాన్ తో కలిసి 1234 అనే స్పెషల్ సాంగ్ తో ఇరగదీసింది. అప్పట్లో ఈ సాంగ్ సెన్సేషన్ అయ్యింది. ఆ తర్వాత ది ఫ్యామిలీ మ్యాన్, ఆర్టికల్ 370 వంటి పాన్ ఇండియా ప్రాజెక్టులతో ఇండస్ట్రీలో సంచలనం సృష్టించింది.అయితే కొన్నాళ్లు తెలుగులో బిజీ హీరోయిన్ గా మారిన ప్రియమణి 2013లో వచ్చిన చెన్నై ఎక్స్ ప్రెస్ చిత్రంలో కనిపించింది. ఇందులో షారుఖ్ ఖాన్ తో కలిసి 1234 అనే స్పెషల్ సాంగ్ తో ఇరగదీసింది. అప్పట్లో ఈ సాంగ్ సెన్సేషన్ అయ్యింది. ఆ తర్వాత ది ఫ్యామిలీ మ్యాన్, ఆర్టికల్ 370 వంటి పాన్ ఇండియా ప్రాజెక్టులతో ఇండస్ట్రీలో సంచలనం సృష్టించింది.2017లో ప్రియమణి ఈవెంట్ మేనేజర్ నుండి సినిమా డైరెక్టర్‌గా మారిన ముస్తఫా రాజ్‌ను వివాహం చేసుకుంది. తాను మతాంతర వివాహం చేసుకోవడం వల్ల తనకు అనేక బెదిరింపులు వచ్చాయని తెలిపింది. పెళ్లి తర్వాత కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉన్న ఆమె ఆ తర్వాత బుల్లితెరపైకి ఎంట్రీ ఇచ్చింది. 2017లో ప్రియమణి ఈవెంట్ మేనేజర్ నుండి సినిమా డైరెక్టర్‌గా మారిన ముస్తఫా రాజ్‌ను వివాహం చేసుకుంది. తాను మతాంతర వివాహం చేసుకోవడం వల్ల తనకు అనేక బెదిరింపులు వచ్చాయని తెలిపింది. పెళ్లి తర్వాత కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉన్న ఆమె ఆ తర్వాత బుల్లితెరపైకి ఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడిప్పుడే సినిమాల్లో నటిస్తుంది. ఆమె చివరిగా నటించిన సినిమా 'ఆఫీసర్ ఆన్ డ్యూటీ' ఫిబ్రవరి 20, 2025న విడుదలైంది. ఇందులో కుంచాకో బోబన్ ప్రధాన పాత్ర పోషించారు. ఇక ఇప్పుడు ఫ్యామిలీ మ్యాన్ మూడో సీజన్ లో నటిస్తుంది. ఇప్పుడిప్పుడే సినిమాల్లో నటిస్తుంది. ఆమె చివరిగా నటించిన సినిమా 'ఆఫీసర్ ఆన్ డ్యూటీ' ఫిబ్రవరి 20, 2025న విడుదలైంది. ఇందులో కుంచాకో బోబన్ ప్రధాన పాత్ర పోషించారు. ఇక ఇప్పుడు ఫ్యామిలీ మ్యాన్ మూడో సీజన్ లో నటిస్తుంది. ఇక సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ చిన్నది చీరకట్టులో నెటిజన్స్ మతి పోగొడుతుంది. తాజాగా మరోసారి చీరకట్టులో అదరగొట్టింది ఈ అమ్మడు.ఇక సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ చిన్నది చీరకట్టులో నెటిజన్స్ మతి పోగొడుతుంది. తాజాగా మరోసారి చీరకట్టులో అదరగొట్టింది ఈ అమ్మడు.



# అదృష్టం అంటే నీదే భయ్యా



బిగ్ బాస్‌లో బిగ్ ట్విస్ట్.. హౌస్ లో ఈవారం అందరూ నామినేట్ అయ్యారు. ఒక్కరు తప్ప.. సోమవారం వచ్చిందంటే చాలు హౌస్ లో నామిషన్స్ షురూ అవుతాయి. ఇప్పటివరకూ జరిగిన నామినేషన్స్ ఒకెత్తు నిన్నటి ఎపిసోడ్ లో జరిగిన నామినేషన్స్ ఒకెత్తు.. ఏకంగా హౌస్ లో ఉన్న అందరూ నామినేట్ అయ్యారు. ఒక్కరు తప్ప.. నిన్నటి ఎపిసోడ్ లో హౌస్ మేట్స్ మధ్య పెద్ద యుద్ధమే జరిగింది. కొంతమంది చెప్పిన పాయింట్స్‌నే మళ్లీ చెప్పి నామినేట్ చేస్తే మరికొంత మంది మాత్రం కొత్త కొత్త పాయింట్స్ తో నామినేట్ చేశారు. ప్రస్తుతం11 మంది సభ్యులున్నారు. ఇంకా ఆరు వారాల ఆట మాత్రమే మిగిలుంది. నిన్నటి ఎపిసోడ్‌లో ఏకంగా 10మంది నామినేట్ అయ్యారు. ఇక హౌస్‌మేట్స్ అందరినీ గార్డెన్ ఏరియాలో కూర్చోబెట్టి ఓ టైమర్ పెట్టాడు బిగ్ బాస్.. ప్రతి ఒక్కరూ ఒక్కరిని మాత్రమే నామినేట్ చేయాలి.. మీ నామినేషన్ కేవలం ఐదు నిమిషాల్లో పూర్తి చేయాలంటూ బిగ్‌బాస్ ట్విస్ట్ ఇచ్చాడు. అలాగే నామినేట్ అయిన వారు షవర్ కింద కూర్చోవాలి.. వారి పై బురద అవ్వడానికి ట్రై చేస్తున్నారు.. కానీ తనుజ కోసం మీరు వదిలేశారు అని చెప్పుకొచ్చాడు ఇమ్మూ. ఆ తర్వాత దివ్యని నామినేట్ చేసింది రీతూ.. కెప్టెన్సీ కంటెండర్ రేసులో సాయికి ఒకరిని తీసే ఛాన్స్ వస్తే ఫస్ట్ నిన్ను ఎలిమినేట్ చేయాలని అనుకున్నాడు.. కానీ నువ్వు అతన్ని మేనిపులేట్ అవసరం వచ్చినప్పుడు బాణాల్లా వాళ్లని వదులుతావ్.. అలానే గేమ్ విషయానికొస్తే ఓవర్ స్మార్ట్‌గా ఉన్నట్లు అనిపించింది.. అంటూ రీతూ పాయింట్ చెప్పింది. దాంతో దివ్య కూడా రీతూకి గట్టిగా ఇచ్చిపడేసింది. చెప్పినట్లు చేసేయడానికి వాళ్లందరూ చిన్న పిల్లలా.. అంటూ దివ్య కౌంటర్లు వేసింది.ునేట్ చేయాలని ట్రై చేసావ్.. ఇలా నువ్వు హౌస్ లో ఓ గ్యాంగ్ క్రియేట్ చేసుకొని నువ్వు చెప్పింది వాళ్లు చేయాలి అనుకుంటావ్..

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794